నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 01, డిసెంబర్ 2022 16 పేజీలు



## రోడ్లపై స్పీడ్ లిమిట్ ఏర్పాటు చేయండి

కలెక్టర్ పమేలా సత్పతి

2లో...

## ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై నేడు మునుగోడులో మంత్రుల సమీక్ష

2లో...

# యాసంగికి సన్నద్ధం

- పొలం పనుల్లో రైతులు తలమునకలు
- ఒక పక్క వరి ధాన్యం అమ్మకాలు..
- మరో పక్క వరి సాగుకు పనులు ముమ్మరం
- రైతుల్లో పెరిగిన సాగు భరోసా

**ప్రభాతవార్త ప్రతినిధి, సూర్యాపేట:** యాసంగిలో వరి పంట సాగు పనుల్లో రైతులు తలమునకలు అయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో వచ్చిన వరి ధాన్యంను విక్రయించేందుకు ధాన్యం కేంద్రాల్లో ఓ పక్క నిల్వ చేయగా మరోపక్క యాసంగి వరి పంట సాగుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. చెరువులు, కుంటల్లో నీరు సమృద్ధిగా ఉండడంతో ఇప్పటికే పొలాల్లో నీటి నిల్వలు చేయడంతో పాటు వరి నారు పోశారు. అంతేకుండా అరకలు, ట్రాక్టర్ల సహాయంతో చేలు దున్ని నార్లు వేసేందుకు సిద్ధం చేశారు.

2 లో..



# యాదగిరిగుట్టలో 100 పడకల ప్రభుత్వ దవాఖాన

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆసుపత్రిగా మారుస్తూ జీవో జారీ
- నియోజకవర్గ వ్యాప్తంగా 13 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు
- ఫలించిన విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి కృషి



2లో...

# సాంకేతిక విద్యకు.. దూరం

## అలంకార ప్రాయంగా కంప్యూటర్లు

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఉన్నత పాఠశాలల్లో లక్షలాది రూపాయలతో ప్రభుత్వం కంప్యూటర్లను ఏర్పాటు చేసినా అవి వినియోగంలోకి రావడం లేదు. భోదించే వారు లేక మూలనపడ్డాయి. దీంతో విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమవుతున్నారు.

**ఒక్కో పాఠశాలకు 10 నుండి 15 అందజేత...**

సుమారు దశాబ్ద కాలం క్రితం ఒక్కో ఉన్నత పాఠశాలలో 10 నుండి 15 వరకు కంప్యూటర్లను అందించారు. తాత్కాలిక ప్రాతిపదికన భోదకులను నియమించారు. సుమారు ఆరేళ్ల తరువాత ప్రభుత్వం వీరిని తొలగించింది. మండలంలోని పాఠశాలల్లో ఒకటి, రెండు మినహా ఎక్కడా కూడా కంప్యూటర్లు పనిచేయడం లేదు. ప్రత్యేక గదుల్లో భద్రపరిచినా అవి దుమ్ము పట్టిపోతున్నాయి.

2 లో..



# అస్తవ్యస్థంగా మాల్ బస్టాండ్

- అభివృద్ధికి ఆమడ దూరం
- పట్టించుకోని ఆర్‌టిసి అధికారులు

**చింతపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త**

గత 30 సంవత్సరాల క్రితం చింతపల్లి మండల పరిధిలోని హైద్రాబాద్ – నాగార్జునసాగర్ రహదారి వెంటమాల్ విటి నగర్ గొడకొండ్ల సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్‌టిసి మాల్ బస్టాండ్ నాటి నుండి నేటి వరకు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండటం గమనార్హం. పాలకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా ప్రయాణీకుల కోసం ఏర్పాటు చేసిన నిత్యం రద్దీగా ఉండే మాల్ బస్టాండ్ మాత్రం అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరం. ఈ ప్రాంతమూడు

2లో...





## సాంకేతిక విద్యకు విద్యార్థులు దూరం

**(మొదటి పేజీ తరువాయి..)**

మరమ్మత్తులు చేసేది ప్రైవేట్ సంస్థ ఏజెన్సీ కావడంతో నిర్వహణ కూడా చూసుకోవడం లేదు. వాటికి అమర్చిన కేబుళ్లను ఎలుకలు కొరుకుతున్నాయి. మండలంలో 24 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 11 ఉన్నత పాఠశాలలకు గానూ 3416 మంది విద్యార్థులు వివిధ తరగతులలో విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరంతా సాంకేతిక విద్యలో రాణించాల్సి ఉంది.

**పాఠశాలల వారీగా కంప్యూటర్లు...**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్రాంపల్లిలో 10, వెలిమినేడులో 15, పెద్దకాపర్తిలో 11, చిట్యాలలో 11, నేరడలో 11, వట్టిమర్తిలో 10, ఉరుమడ్లలో 11, ప్రాథమికోన్నత పాఠశాల పిట్టంపల్లిలో 5, తాళ్లవెల్లంలలో 5 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లోని కంప్యూటర్లు ఉన్నా అవి తుప్పు పట్టే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఇవి అన్ని పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్నాయి.

**కంప్యూటర్ నేర్చుకోవాలని ఉంది: బండ శ్రీలక్ష్మి, పదవ తరగతి, గుండ్రాంపల్లి**



కంప్యూటర్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నా దూరం అవుతున్నాం. గతంలో మా పాఠశాలలో బోధనకులు రెండేళ్ల పనిచేశారు. ప్రస్తుతం భోదకులు లేకపోవడంతో కొన్ని కంప్యూటర్లు మూలనపడ్డాయి.

**పాఠశాలల వారీగా వివరాల నమోదు: కూకుట్ల నర్సింహ, మండల విద్యాధికారి, చిట్యాల**



కంప్యూటర్ల నిరుపయోగంపై ఉన్నతాధికారులు పాఠశాలల వారీగా వివరాలు అడిగారు. వివరాలను నమోదు చేశాం. బాగు చేయించే విధంగా దృష్టిసారిస్తున్నాం. గతంలో నిర్వహణ బాధ్యత ప్రైవేట్ వారికి అప్పగించడంతో సమాచారం ఇచ్చినా సకాలంలో వారు స్పందింలేదు. భోదకుల నియామకం విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# అస్తవ్యస్థంగా మాల్ బస్టాండ్

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాల కూడలి నాంపల్లి, మర్రిగూడ, చండూర్, నల్లగొండ ప్రాంతాలకు నుండి వచ్చి వెళ్ల బస్సులు, అదే విధంగా 60 నుండి 70 బస్సులు, హైద్రాబాద్, దేవరకొండ డిపోల నుండి సమారు 100 బస్సులు ప్రయాణీ కులతో రద్దీగా వెళుతుంటాయి. అదేవిధంగా హైద్రాబాద్ నుండి విజయవాడ, ఒంగోలు, మాచర్ల, గుంటూరు తదితర ప్రాంతాలకు ఈ హైవేపై నుండి ఆంధ్రకు బస్సులు సైతం వెళుతుంటాయి. దీంతో గొడకొండ్ల, మాల్ విటిన గర్‌లో ఏర్పాటు చేసిన బస్టాండ్ ప్రతినిత్యం ప్రయాణీకులతో నిండికొని ఉంటుంది. అదేవిధంగా మహబూబ్‌నగర్, మాడ్గుల, ఆమనగల్, కల్వకుర్తి ప్రాంతాల నుండి కూడా బస్సులు ఈ బస్టాండ్‌కు వచ్చి వెళుతుంటాయి. గొడకొం డ్ల గ్రామం ప్రతినిత్యం దిన దినాభివృద్ధి చెందుతూ సుమారు 4వేల పై చిలుకు జనాభాతో ఈ ప్రాంతం ఎపుడు రద్దీగా ఉంటుంది. చింతపల్లి మండలకేంద్రానికి, రంగారెడ్డి జిల్లా బోర్డర్‌లో ఈ బస్టాండ్ నెలకొని ఉండటంతో ఇ బ్రహీంపట్నం డిపోకు చెందిన బసు ్సలు అరగంటకు ఒకసారి వచ్చి వెళుతుంటాయి. ఇంత రద్దీగా ఆర్టీసి బస్సులు వచ్చి వెళుతున్నప ్పటికీ ఆర్‌టిసి అధికారులు ఈ మాల్ బస్టాండ్‌పై దృష్టి మళ్లించకపోవడంతో అభివృద్ధికి నోచుకోక లేదని, ప్రయాణీకులు బస్టాండ్ ఆవరణలో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి దుస్థి నెలకొం ది. బస్టాండ్ వెనుక భాగాన మురికి కూపంతో గ్రామం నుండి వచ్చే డ్రైనేజీలలో మురికి నీరు బస్టాండ్ సమీపంలో నే నిలిచి ఉండటంతో దుర్గంధం వెదజల్లుతుంది. దీనికి తోడు బస్టాండ్‌కు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో పందులు స్వైర విహారం చేస్తూ ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తునా ్నయి. అదేవిధంగా ప్రయాణీకులు తా ము తెచ్చుకున్న వాహనాలను ఎక్కడి పడితే అక్కడ పెట్టడంతోపాటు ఆటోలు, కార్లు,జీపులు, ప్రైవేట్ వాహనాలు బస్టాండ్‌లోని చెట్ల కింద పెట్టడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళ ప్రయాణీకులకు మూత్రశాలలు సరిగా లేకపోవడంతో ఆడవారు, మగవారు సైతం మల విసర్జనకు వెళ్లాలంటే దారుణమైన పరిస్థి తి. అదేవిధంగా ప్రయాణీకులకు దాహం వేసినట్లయితే మంచినీరు కోసం రోడ్డు అవతలికి వెళ్లి తాగు నీటిని తెచ్చు కోవలసిన పరిస్థితి ఎదురవుతుంది. దీనికి తోడు రాత్రి సమయంలో బస్టాండ్ ఆవరణలో విద్యుత్ లైట్లు లేక ప్రయాణీకులకు నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు ఎదురొ ్కంటున్నారు. ఇటీవల కంట్రోలర్ ఉండి బస్టాండ్‌లో బస్‌లను ఆదుపు చేయడంతో పాటు ప్రయాణీకులకు వివరాలు, సూచనలు అందించేవారు. కంట్రోలర్ సమయానికి రాకపోవడంతో ఏ బస్సు ఎటు పోతుందో అర్దం కాని పరిస్థితి నెలకొంటుంది. ప్రతినిత్యం వివిధ ప్రాంతాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థులు బస్ టాప్‌పై ఎక్కి కళాశాలకు రావలసిన పరిస్థితి నెలకొంది. అదేవిధంగా బసా ్టండ్ ముందు రహదారిపై ప్రైవేట్ వాహనాలు ఆపి ప్రయాణీకులను ఎక్కించుకోవడంతో ప్రమాదాలు చోటు చేసుకోవడ ంతో పాటు ఆర్టీసి ఆదాయానికి గండి కొడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయమై ప్రయాణీకులు పలుమార్లు సంబంధిత జిల్లా అధికారులకు, దేవరకొండ, ఇబ్రహీంపట ్నం డిపో మేనేజర్‌కు, ఆర్టీసి అధికారులకు విన్నవించినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారు తప ్ప సమస్య పరిష్కరించడం లేదని వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు, గొడకొండ్ల వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా చొరవ తీసుకొని బస్టాండ్‌లో ప్రయాణీకులకు సరైన సదుపాయాలను కల్పించి తోడ్పాటును అందించాలని ఆర్టీసి అధికారులను కోరుతున్నారు.

# వ్యర్థాల సేకరణ ప్రక్రియపై నివేదికలు అందజేయాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, ప్రభాతవార్త :**

మున్సిపాలిటీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పందుల ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో మున్సిపల్ చైర్మన్‌లు, మున్సిపల్ ప్రత్యేక అదికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఈలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లతో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యం, పచ్చదనం కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ ప్రక్రియ నివేదికలను పరిశీలించిన కలెక్టర్ నూరు శాతం జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం ఏశారు. మున్సిపల్ కమీషనర్‌లు ప్రతి రోజు డిఆర్‌సీసీలను తనిఖీ చేసి వ్యర్థాల సేకరణ ప్రక్రియపై నివేదికలు అందజేయాలని అన్నారు. యంత్రాలు, స్వచ్ఛవాహనాలు, సిబ్బందిని సమకూర్చినా ఎందుకు వ్యర్థాల సేకరణ ఆశించిన విధంగా జరగడం లేదని ప్రశ్నించారు. వ్యర్థాల సేకరణ తక్కువ జరుగుతున్న వార్డులలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. తడి, పొడి వ్యర్థాల సేకరణ పక్కాగా జరగాలని, ఆరు బయట చెత్త వేస్తే జరిమానా విధించాలని అన్నారు. వార్డుల వారిగా సమీక్షలు నిర్వహించాలని అన్నారు. వ్యర్థాల సేకరణలో పక్కా ప్రణాళిక ఉండాలని, ప్రగతి మైదానంలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి వార్డులో తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఇండోర్ షటిల్ కోర్టు ఏర్పాటు ప్రక్రియ ఎందుకు జాప్యం జరుగుతున్నదని ప్రశ్నించారు. శ్రీనివాసనగర్ ప్రాంతంలోపేరుకుపోయిన వ్యర్థాలు తొలగింపుకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి పరిశుభ్రం చేపించి పార్కు ఏర్పాటు చేయాలని పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. వైకుంఠ దామాల్లో నీటి సౌకర్యంక కల్పించాలని, వైకుంఠ దామాలను పచ్చని చెట్లతో అందంగా తయారు చేయాలని, సంరక్షణకు వాచర్లను నియమించాలని తెలిపారు. అంతిమ కార్యక్రవ ాలు నిర్వహణ రిజిష్టర్ నిర్వహించాలని, సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్నాయని కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న సంవత్సరంలో మొక్కలు నాటేందుకు నర్సరీలలో మొక్కలు నాటే పనులు ప్రారంబించాలని తెలిపారు. రహదారుల ప్రక్కన వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో పందుల సంచార నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. 10 రోజుల్లో మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్‌లు నవీన్‌కుమార్, అంకుష్‌వలి, శ్రీకాంత్, మాధవి, ప్రజారోగ్యశాఖ ఈఈ రంజిత్, డీఈ శ్రీనివాస్, డీఈలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు పాల్గొన్నారు.

## యాసంగికి సన్నద్ధం

గత సీజన్‌లో వచ్చిన దిగుబడులు, తిరిగి ప్రభుత్వం ఇచ్చే మద్ధతు ధరలో రైతులు సాగు చేసేందుకు భరోసా కలిగింది. దీంతో ఈ యాసంగిలో కూడా వరి పంట సాగు చేసేందుకు రైతులు ఉత్సహం చూపుతున్నారు. వానకాలంలో కురిసిన భారీ వర్షాలతో గ్రామాల్లోని చెరువులు, కుంటలన్నీ నిండు కుండలను తలపిస్తున్నాయి. దీంతో వరి సాగు పై రైతులు ఆసక్తిచూపుతున్నారు. భూగర్భ జలాలు సైతం పెరగడంతో రైతులు ఆనందంగా ఉన్నారు. ప్రభుత్వం నుంచి వరి సాగు పై ఎలాంటి అంక్షలు లేకపోవడంతో రైతుల్లో మరింత భరోసా నెలకొంది. గ్రామాల్లో వరి పంట నమ్ముకొని రైతులు సాగు చేస్తున్నారు. ప్రతి యేట మాదిరిగా అధికదిగుబడులు వచ్చి, రైతులకు లాభాసాటిగా వరి పంట నిలుస్తుందని ఆశతో ఉన్నారు. ఏది ఏమైనా ఈ యాసంగి పంటల సాగుకు రైతులు సర్వ సిద్ధం చేసుకున్నారు.

## రోడ్లపై స్పీడ్ లిమిట్ ఏర్పాటు చేయండి

**భువనగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త :**

జిల్లాలో రోడ్లపై స్పీడ్ లిమిట్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటి సహావేశం నిర్వహించారు. జిల్లాలో దాదాపు 900 కిలోమీటర్లు పరిధి కలిగిన 76 రోడ్లలో ట్రాఫిక్ కాంట్రోల్ ఏర్పాట్లను ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించారు. కమిటి ఆమోదం తర్వాత జిల్లా గజిట్‌లో పబ్లిష్ చేయడంరుగుతుందని, అనంతరం రోడ్లమీద స్పీడ్ లిమిట్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ కంట్రోలింగ్ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్పీడ్ లిమిట్ ఏర్పాటుతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రమాద నివారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిటి సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపెందర్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ సైదులు, ఆర్ అండ్ బి ఎగ్జిగ్యూటీవ్ ఇంజనీర్, శంకరయ్య, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు బిల్యా నాయక్, సురేందర్, సుశీలాబాయి, నేషనల్ హైవే డిప్యూటి ఈఈ రవీందర్, సిఐ శివశంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో 100 పడకల ప్రభుత్వ దవాఖాన

**యాదగిరిగుట్ట, నవంబర్ 30, ప్రభాతవార్త:**

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీతామహేందర్ రెడ్డి శ్రమకు ఫలితం దక్కింది. పవిత్ర పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్టకు 100 పడకల ఆసుపత్రి మంజూరైంది. ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా మారుస్తూ వైద్యా విధాన పరిషత్ బుధవారం జీవోను జారీ చేశారు. ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి రూ. 45 కోట్ల 79 లక్షలను ప్రబుత్వం ఖర్చు చేయనుంది. ఇదే కాకుండా ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 13 ప్రాథమిక ఉప కేంద్రాలను ప్రబుత్వం మంజూరు చేసింది. ఒక్కో దానికి రూ. 20 లక్షలు ఖర్చు చేయనున్నా రన్నారు. సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు : విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డిముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతో ప్రస్తుతం యాదాద్రి ఆలయానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని తిరుపతి స్థాయిలో భారీ సంఖ్య లో భక్తులు స్వయంబువులను దర్శించుకుంటున్నా రన్నారు ఈ తరుణంలో పట్టణాభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం ఉన్న 6 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రి మారుస్తూ జీవో నంబర్ : 722 ద్వారా ఉత్తర్వులు విడుదల చేయడం హర్షదాయ కమని ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు జిల్లా మంత్రి జగదీష్ రెడ్డికి, తదితరులకు ప్రబుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రజా ఆరోగ్యానికి ప్రబుత్వ కట్టుబడి ఉందన్నారు.

## ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై నేడు మునుగోడులో మంత్రుల సమీక్ష

**నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 30 ప్రభాతవార్త**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అమలుపై రాష్ట్ర పురపాలక,పట్టణ అభివృద్ధి, ఐ.టి.శాఖ మంత్రి కె.టి.రామారావు,రహదారులు,భవనాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి,రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ లు,రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్‌రావులు మునుగోడులో నేడు ఉమ్మడి జిల్లా నల్గొండ,యాదాద్రి బువనగిరి, సూర్యాపేట జిల్లాల అధికారులతో నల్గొండలో సమీక్షించనున్నారు. ఈ సమావేశంలో మంత్రులతో పాటు ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.మంత్రుల సమీక్షా సమావేశం నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం మునుగోడ్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూసింగ్,అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు,సూర్యాపేట ఎస్.పి.రాజేంద్ర ప్రసాద్,నల్గొండ అర్.డి.ఓ.జయచంద్రారెడ్డి, డి.ఎస్.పి.నర్సింహారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు చేశారు.

# దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ నిరసన

## రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

*దేవరకొండ, నవంబర్ 30, ప్రభాతవార్త:*



రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు రైతు నిరసన దీక్ష ర్యాలీ చేపట్టారు. నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, టిపిసిసి సభ్యులు నేనావత్ కిషన్ నాయక్ , ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో రైతులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు. ధరణి పోర్టల్, పోడు భూములు, రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు బంధు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ రైతు నిరసన దీక్ష చేపట్టారు, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, రైతులు స్థానిక ఐబి నుండి భారీ ర్యాలీతో వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు ఆందొళన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రబుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ ప్రక్రియను రద్దు చేయకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని రాష్ట్ర ప్రబుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో నిత్యవసర ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందొళన వ్యక్తం చేశారు. తమది రైతు ప్రబుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ అందుకు భిన్నంగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని వారు ఆరోపించారు. ధరణి పోర్టల్ కారణంగా ఇప్పటికే చాలామంది రైతులు తీవ్ర ఇబ్బందులతో మృతి చెందారని తెలిపారు. పోడు భూముల సమస్యల వల్ల చందంపేట, పీఏ పల్లి, నేరేడు గొమ్ము, మండలాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు అన్నారు. తక్షణమే పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారని తెలిపారు. నోటుతో గాలం వేసి ప్రజాస్వామాన్ని కూని చేస్తున్నారని మండిపడ్డారు, బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న అధికార పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ కు సిగ్గుచేటని, ఇప్పటికైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రుణమాఫీ చేయాలని ప్రబుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సిరాజ్ ఖాన్, జాలే నరసింహారెడ్డి, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ,ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా ఇమ్రాన్

*భువనగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త :*



ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా ఎండి.ఇమ్రాన్ ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. యాదగిరిగుట్టలో ఈ నెల 27,28,29 తేదిల్లో మూడు రోజుల పాటు జరిగిన ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మహాసభలో ఈ ఎన్నికలు నిర్వహించారు. భువనగిరి పట్టణంలో జన్మించిన ఇమ్రాన్ 2009 నుండి ఏఐటియుసి చురుకైన కార్యకర్తగా జిల్లాలో కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారు. ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా, కౌన్సిల్ సభ్యులుగా పనిచేశారు. ఏఐటియుసి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఇమ్రాన్ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల సమస్యల పరిష్కారానిక కృషి చేయడంతో పాటు ఏఐటియుసి విస్తరణకు బలోపేతమే లక్ష్యంగా కార్యాచరన రూపొందించనున్నట్లు తెలిపారు.

## ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం

*భువనగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త :*



సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.పాపిరెడ్డి మాట్లాడుతూ భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన నిర్వహస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నుండి శంకర్, జ్యోతి, సిద్దులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారిణి మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుని సరైన వ్యక్తి ఓటు వేయాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఆదారపడి ఉందని, ఓటు వజ్రాయుదం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు ఏ.సుజాత, ఏ.మురళి. ఎస్ఎస్ కుమార్, ఏ.నర్సింహ, ఆర్.అవనీధర్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తత మాసంపై అవగాహన కార్యక్రమం

*భువనగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త :*

దత్తత మాసం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వారు, జిల్లా బాలల పరిరక్షణ విబాగం దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా, శిశు వికలాంగుల మరియు వయోవృద్దుల సంక్షేమ అధికారిణి కెవి.కృష్ణవేణి మాట్లాడుతూ మాతృత్వం ఒక వరం అందుకు దత్తత మరో మార్గం అని పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తత కోసం దరఖాస్తు ఎలా చేసుకోవాలో దత్తత ప్రక్రియ కోసం వారికి కావాల్సిన సాదారణ దృవీకరణ పత్రాలు అయిన ఆదార్ కార్డు, పాన్ కార్డు, జనన దృవీకరణ, ఆదాయ దృవీకరణ, వివాహ నమోదు దృవీకరణ, మొదలగు దృవీకరణ పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎవ్వరూ అక్రమ దత్తతకు పాల్పడవద్దని చట్టబద్దంగా దత్తత తీసుకోవాలని, ప్రస్తుతం దత్తత చాలా సులభతరం అయిందని అన్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లల కొరకు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని దత్తత పేరుతో పిల్లలను అమ్మడం,కొనడం చట్టరిత్యా నేరమన్నారు. ఈ



కార్యక్రమంలో బాల రక్షణ భవన్ కోఆర్డినేటర్ చందనేశ్వరి, బండారు జయశ్రీ, చైల్డ్ వెల్ఫెర్ కమిటి సభ్యులు రుద్రమాదేవి, శివరాజ్, మల్లేశ్, ఇస్తారి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి పి.సైదులు, ప్రొటక్షన్ ఆఫీసర్ అలివేలు, కవిత, సుష్మ, సోషల్ వర్కర్స్ మత్య్సగిరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో దుస్తువుల పంపిణి

*భువనగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త :*



వ్యవసాయ మార్కెట్ కమిటి భువనగిరి నందు విధులు నిర్వహిస్తున్న హమాలి, దడ్వాయిలకు ఏకరూప దుస్తువులు మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్రెడ్డి చేతులమీదుగా బుధవారం పంపిణి చేశారు. ఇట్టి కార్యక్రమం మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, సభ్యులు కొండ స్వామి, రెగు వెంకటేశ్, సురకంటి సుధాకర్, సీద అయిలయ్య, ముత్యాల మహిపాల్రెడ్డి, దొడ్డెబోయిన చంద్రయ్య, కుంట్లోల్ల మహేష్కుమార్, వెల్దుర్తి రఘునాథ్, దిరావత్ లింగ, మహేందర్రెడ్డి, జిల్లా వెంకటమ్మ, పుండరీకం, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్రెడ్డి, అగ్రికల్చర్ ఏడి దేవ్సింగ్, డిఎంఓ సభిత, కార్యదర్శి అంజిత్రావు, సూపర్వైజర్ రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

*భువనగిరి టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త :*



స్థానిక ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి నివాసంలో వారి చేతుల మీదుగా మూడు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అనారోగ్యంతో ఉన్న వారికి చేయుతనిస్తూ సిఎం రిలీఫ్ ఫండ్ను విడుదల చేసినట్లు తెలిపారు. పట్టణంలోని హనుమాన్వాడకు చెందిన పెంట సంధ్య రూ.62,500, జలీల్పురాకు చెందిన రాబియా బేగం రూ.42 వేలు, పహాడినగర్కు చెందిన ఫాతిమాకు రూ.27 వేలు చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ ఎండి.లయక్ అహ్మద్, సయ్యద్ హైమద్, నయీం, మురళికృష్ణ, హైమద్, అజీంఖాన్, రెజ్వాన్, ఫయీం, సల్మాన్, అబ్దుల్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ రద్దు చేయాలి

*భువనగిరి టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త :*



పిసిసి, డిసిసి ఇచ్చిన పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బాబు జగ్జీవన్రాం చౌరస్తా వద్ద ధరణి పోర్టల్ను రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలు తీర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ధరణి పోర్టల్ను రద్దు చేయాలని అన్నారు. పోడు భూముల సమస్యలను, రైతు బంధు సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఎంపిపి నూతి రమేష్, కృష్ణ యాదవ్, కైరంకొండ వెంకటేశ్, కోట స్వామి, బెండ శ్రీకాంత్, బర్రె నరేష్, అవైస్ చిస్తి, చిక్కుల వెంకటేశ్, బబ్లు, రషీద్, పిట్టల రజిత, మనోజ్, నాగయ్య, వెంకటేశ్, బాలరాజ్, నర్సింహ, కబీర్, నాగరాజు, రాజు, శ్రీధర్, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కన్వీనర్గా ఎంపికైన పొట్ట యాదమ్మ

*బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త :*

బీబీనగర్ గ్రామ పంచాయతీ కార్మికురాలిగా పనిచేస్తూ మండల గౌరవ అధ్యక్షురాలిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పనిచేస్తున్న పొట్ట యాదమ్మ ఇటీవల నాగర్కర్నూల్ మహాసభలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ 33 జిల్లాల మహిళా కన్వీనర్గా ఎంపికైనట్లు తెలిపారు. తన ఎన్నికకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికుల హక్కుల కోసం తనవంతు పోరాటం చేస్తానని తెలిపారు.

# యాత్రలు అభివృద్ధికి తోడ్పడాలి అశాంతికి కాదు

*భువనగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న యాత్రలు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అశాంతికి తోడ్పడకూడదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో పార్టీ జిల్లా కమిటి సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో పెరుగుతున్న ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం లాంటివి పట్టించుకోకుండా వాటి గురించి మాట్లాడకుండా ఊర్ల పేర్లు, ప్రాంతాల పేర్లు మార్చితే అభివృద్ధి జరుగుతుందని చెప్పడం సిగ్గుచేటన్నారు. అలాంటి మాటలు అశాంతికి కారణం అవుతాయని అన్నారు. రాష్ట్రాల విభజన హామీలు అమలు చేయకుండా దేశంలో అశాంతిని నెలకొల్పే విధంగా ప్రాంతాల పేరుతో, కులాల పేరుతో, మతాల పేరుతో మనుషుల మధ్య వైశ్యామ్యాలను పెంచుతూ, అల్లర్లను ప్రేరేపించే ఉపన్యాసాలు చేయడం సరైన విధానం కాదన్నారు. విభజన హామీలు అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు, నిరుద్యోగం, ఆకలి సూచీలో భారతదేశం స్థానం చూస్తుంటే దేశ




ఆర్థిక వ్యవస్థ ఎటువైపు వెళ్తుందో సందేహం కలుగుతుందని అన్నారు. ఇలాంటి విదానాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాల్‌రాజు, మండల కార్యదర్శులు సిర్పంగి స్వామి, బొల్లు యాదగిరి, మాయ కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశ్, గంగదేవి సైదులు, పగిళ్ల లింగారెడ్డి, బండారు నర్సింహ, ఎంఎ ఇక్బాల్, మద్దెపురం రాజు, ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, బుర్రు అనీల్, కూరెళ్ల బిక్షం, గడ్డం వెంకటేశ్, మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడు

*భువనగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త :*

తెరాస ఎమ్మెల్యేలు అంతా కట్టగట్టుకుని షర్మిలమ్మపై పెద్దపెద్ద మాటలు మాట్లాడడాన్ని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ తీవ్రంగా ఖండించారు. బాల్క సుమన్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటి చేసి విఆర్ఎస్ తీసుకోవాల్సిందే అన్నారు. మీరు సక్రమంగా ప్రజా సేవ చేస్తే వైఎస్ఆర్‌టిపి పుట్టేదే కాదని, నిరంకుశ పాలన వల్ల ప్రజల పక్షాన పోరాటం చేయడానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పుట్టిందన్నారు. బాస్క సుమన్ తలుచుకుంటే షర్మిల గోదారి కూడా దాటదు అని మాట్లాడిన దిక్కుమాలిన మాటలకు వెంటనే వైఎస్ షర్మిలకు క్షమాపన చెప్పాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత ఒక మహిళ అయి ఉండి ఎంపి అరవింద్‌ను నిజామాబాద్



చౌరస్తాలో చెప్పు తీసుకుని కొడతా అన్నప్పుడు మీకు గుర్తుకు రాలేదా. మహిళలు అలాంటి వ్యాఖ్యలు చెయ్యకూడదని ప్రశ్నించారు. తెరాస ఎమ్మెల్యేల అవినీతి చిట్టా ఎక్కడ బయటపెడతారో అని బయపడుతున్నారని అన్నారు. వెంటనే షర్మిలమ్మకు బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షులు షకీల్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, పట్టణ మైనార్టీసెల్ అద్యక్షులు వాహెద్, అసద్, ఇర్ఫాన్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*మోటకొండూర్, నవంబర్ 30 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మేడికుంటపల్లి 1, దిలావర్‌పూర్ 2, ఇక్కుర్తి 4, మాటూరు 2, అమ్మనబోలు 1, తేర్యాల 2, చామపూర్ 1, వర్టూరు 1 మొత్తం 14 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఇంటింటికి ఎంపిపి పైళ్ళ ఇంధిరా సత్య నారాయణరెడ్డి, జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిల్ల బారం కావొద్దనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ ఈ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. దేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో చేయలేనన్న సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి కింద రూ.లక్ష 116 లను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సునీల్ కుమార్, ఎంపిటిసిలు పన్నాల అంజిరెడ్డి, పోలపల్లి జ్యోతిలక్ష్మి, నిమ్మని స్వప్న సుబ్రమణ్యం, వైస్ ఎంపిపి ఇల్లందుల మల్లేశ్, సర్పంచ్‌లు పన్నాల బాయమ్మ, చొప్పరి మాధవి, చామకూర అమరేందర్‌రెడ్డి, పోతిరెడ్డి స్వప్న స్కైలాబ్‌రెడ్డి, గీత, శ్రీశైలం, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు బొట్ల యాదయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. బురాన్, నాయకులు బీస కృష్ణం రాజు, ఏనుగు అంజిరెడ్డి, పన్నాల నవీన్‌రెడ్డి, ఏనుగు చంద్రారెడ్డి, వివిద గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలి

*భువనగిరి టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త :*



డిసెంబర్ 7న భువనగిరిలో జరుగు సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలోని రైస్‌మిల్ హమాలి కార్మికుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామి నేటికి అమలు చేయడంలేదని, రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రేట్లులేక, సంక్షేమ బోర్డులేక అనేక మంది యాక్సిడెంట్ జరిగి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామి ప్రకారం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొనే సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొం దించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, బాలమల్లయ్య, అయిలయ్య, కొమురయ్య, ఎల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

# కనీస వేతన జీఓలను సవరించాలి

*బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త :*




షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ సంస్థల కనీస వేతనాల జీఓను సవరించాలని కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో 8వ మహాసభలో చంద్రారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కందాడి దేవేందర్‌రెడ్డి, గడ్డం ఈశ్వర్, సయ్యద్ ఉమర్, పలుగుల మునీశ్వర్‌రెడ్డి, పొట్ట యాదమ్మ, శ్రీరాం అంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

# మంచినీరు అందించడమే లక్ష్యం

*బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త :*



మండలంలోని ఎర్రబెట్టి తండా గ్రామ పంచాయతీ పరిధిలోగల ఎల్ డిఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను మరమ్మత్తు నిర్వహించి తిరిగి ప్రజలకు అందుబాటులో తీసుకుచ్చిన సందర్భంగా ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తన స్వంత ఖర్చులు రూ.25 వేలు వెచ్చించి వాటర్ ఫిల్టర్‌ను బాగు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందునాయక్ తదితరులు పాల్గొన్నారు

# కుల వివక్ష నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలి

*మోటకొండూర్, నవంబర్ 30 ప్రభాతవార్త :*



కుల వివక్ష నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సబ్‌రిజిస్ట్రార్ తహశీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ వీరస్వామి అన్నారు. మండల పరిధిలోని చందపల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్సి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అంటరానితనం నిర్మూలన, బాల కార్మికుల చట్టాలపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ హక్కులకు బంగం కలిగినప్పుడు అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మున్ని, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష, ఆనంద్,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని జలాల్‌పూర్‌లో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శా ఖ మరియు మేదా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత శిక్షణ, హాస్టల్ బోజన వసతితో పాటు ఉపాది ఆదారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని స్వామి రామానంద తీర్థ డైరెక్టర్ లక్ష్మి తెలియజేశారు. గ్రామీణ సంస్థలో ఎలక్ట్రీషియన్, సోలీర్ సిస్లమ్ ఇన్‌స్టలేషన్ సర్వీస్ 6 కోర్సుకు(ఐటిఐ, డిప్లమా పాస్), టైలరింగ్, ఎంబ్రైడింగ్, జర్దోజి, ఫీల్ట్ బ్యాగ్స్ మేకింగ్ 6 నెలల కోర్సు 8వ తరగతి పాస్ అయిన వారు డిసెంబర్ 5 లోపు అర్హత సర్టిఫికెట్లు, ఆదార్ కార్డు, రెండు పాస్ ఫోట్ సైజు ఫోటోలు, ఆదాయ దృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# విగ్రహ ఏర్పాటుకు స్థల సేకరణ

*గుండాల, నవంబర్ 30 ప్రభాతవార్త :*



మాజి ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి విగ్రహ ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని పిసిసి సభ్యులు అండెం సంజీవరెడ్డి సారద్యంలో అఖిలపక్షాల నాయకులు పరిశీలించారు. బుధవారం ఆయన సుద్దాల గ్రామంలో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యాదగిరిరెడ్డి విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చూట్టారని అందులో భాగంగా స్థల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజి ఎంపిపి నూనెముంతల వెంకటేశ్వర్లు, మాజి జెడ్పిటిసి కోలుకొండ యాదగిరి, సింగిల్‌విండో చైర్మన్ లింగాల బిక్షం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.హరిశ్చంద్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈరసరపు యాదగిరి గౌడ్, సర్పంచ్‌లు గూడ ఉపేంద్ర, ఏలూరి రాంరెడ్డి, ఎంపిటిసి కెమిడి అనిత రవికుమార్, నాయకులు బద్దుల అయిలమ్మ, దంతూరు మల్లయ్య, గూడ మదుసూదన్, సత్యనారాయణ, జగన్మోహన్‌రెడ్డి, గోపాల్, మదు, గడ్డమీది చిన్నసోమయ్య, ఏలె కృష్ణహరి, గూడ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట మండలం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



రాజాపేట, ప్రభాతవార్త:

యాదాద్రి జిల్లా రాజపేట మండలం పాముకుంట మధిర గ్రామం కషాగూడెం నుండి బుధవారం సుమారు 100మంది కాంగ్రెస్ పార్టీ లోకి టీపీసీసీ మేంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారిని బీర్ల అయిలయ్య పార్టీ కండువా కప్పి ఆహ్వాని, అభినందించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. కాశగూడెం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ లోకి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. తెలంగాణ వచ్చిన ప్రభుత్వం 9సంవత్సరాల నుండి మన రాజపేట లో గాని నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ప్రజల వ్యతిరేకత ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి ఉండటం తో.. ఆలేరు లో ఒడిపోతున్నాం అనే సంకేతం రావటం తో అనేక రకాల ప్రలోభాలకు గురిచేస్తు, భయపెట్టి అనేక రకాలుగా కాంగ్రెస్ పార్టీ నాయకులను కొనుగోలు చేద్దామని అనుకుంటూన్నారని తెలిపారు. తప్పకుండా మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లోకి చేరినవారు మాట్లాడుతూ ఆలేరు లో అయిలన్న చేస్తున్న సేవ కార్యక్రమలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి చేరామని అన్నారు ఆలేరు లో ఎమ్మెల్యే గా అయిలన్నను గెలిపించుకుంటమని అన్నారు. పార్టీ లో చేరినవారిలో:శీ. అబ్దుల్, చాంద్ పాషా, మదర్, జాంగిర్, ఇసాక్, నూరు పాషా, ఎండి మదర్, కరీం, ఆలీ, బ కరీం, అస్లాం, బాబు, మోహిం, చిన్న జంగిర్, కసిమ్, జమాల్, ఆసాన్, వాసేన్, రజినీకాంత్, గుంశావలి, ఎండి బడేమియా, మదిర్, కరీం, బడేసాబ్, బాబు, పాషా, రహీం, హిమామ్, బాబు ఇంకా తదితరులు కాంగ్రెస్ పార్టీ లోకి రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పాండు, యువ నాయకుడు ఇంజ నరేష్, ఆధ్వర్యంలో చేరారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



పెన్‌పహాడ్, ప్రభాతవార్త:

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ క్రిష్ణ కోరారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, అందమైన భవనాలు బహుళ అంతస్తులు నిర్మిస్తు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రిలు, రాడ్ బెండింగ్ వర్కర్స్ ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలనువెంటనే పరిష్కరించాలని అన్నారు. దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తు నిర్మాణ రంగాన్నే నమ్ముకుని జీవిస్తున్న అత్యధిక కార్మికులు అనేక కష్టాలను అనుభవిస్తున్న తరుణంలో సిఐటియు సహకారంతో దశబ్దాల పోరాటాల ఫలితంగా 1996 సంవత్సరంలో భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులకు సంఘం ఐక్య పోరాటాల పటిమ వలన దేశవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డు మరియు అనేక సంక్షేమ పథకాలను సాధించుకోగలిగామని ఇవి కార్మికులకు కొంత మేరకు మాత్రమే ఉపయోగపడుతున్న వీటిని కూడా నూతన కోడ్ ల పేర్లతో తొలగించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తుందని ఈ కోడ్‌ల రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటాలు చేస్తుందని ఇటీవల కరోనా పరిస్థితిల వలన తీవ్రమైన సంక్షోభం సంభవించిందని ఫలితంగా నిర్మాణంలో వాడే ముడి సరుకులు ధరలు భారీగా పెరగడంతో మధ్యతరగతి ప్రజలు చిన్నస్థాయి బిల్డర్లు నిర్మాణాలు చేపట్టటమే మానేశారని ఈ నేపథ్యంలో మండలంలో పెండింగ్ క్లైములను తక్షణమే పరిష్కరించాలని 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి రూ. 5000 పెన్షన్ మంజూరు చేయాలని పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బువన నిర్మాణం అండ్ రాడ్ బెండింగ్ వర్కర్స్ రణపంగ జానీ, వెంకన్న, సైదులు, రావులు, పుల్లయ్య, జార్జి, సీమోను, రమేష్, విద్యాసాగర్, కృష్ణయ్య, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి గుడి కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



తుంగతుర్తి, ప్రభాతవార్త:

వనపర్తిలో ఆర్యవైశ్యుల కులదైవం కన్యకా పరమేశ్వరి గుడిని, కూల్చిన వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసు నమోదు చేయాలని తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపి దీనికి బాధ్యులైన వారిపై, చట్టరిత్రా క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వకాలం నాటి కన్యకా పరమేశ్వరి గుడిని, కావాలనే అధికారులు గుడిని కూల్చుడం హేయమైన చర్య అని అన్నారు. తక్షణమే జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణ జరిపించి, అధికారులపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని కోరారు. ఆర్యవైశ్యుల కుల దేవత అయిన కన్యకా పరమేశ్వరి గుడిని ముట్టుకుంటే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య ఉపాధ్యక్షులు ఒరుగంటి సత్యనారాయణ కార్యదర్శి బండారు దయాకర్ తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్, కోశాధికారి మాసెట్టి వెంకన్న, బువన కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ఉపాధ్యక్షులు మాసెట్టి సోమయ్య, ఒరుగంటి అశోక్, తల్లాడ కేదారి, బిక్షం, శ్రీనివాస్, శ్రీహరి, బుద్ధ వీరన్న, తల్లాడ నారాయణ, వెంకన్న, సోమన్న, కృష్ణమూర్తి, తల్లాడ సురేష్, ఒరుగంటి సుభాష్, మహిళా అధ్యక్షురాలు సూర్య కళ, పద్మ, సులోచన, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



తుంగతుర్తి, ప్రభాతవార్త:

టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని గానుగు బండ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2023లో జరిగే సాధారణ ఎన్నికల్లో డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ని మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని అన్నారు. ముఖ్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలైన దళిత బంధు. రైతుబంధు. రైతు బీమా. ఆసరా పెన్షన్లు తదితర పథకాలతో పాటు రైతుకు 24 గంటల కరెంటు. రైతు పండించిన పంటలను ఐకెపి కేంద్రాలు కేంద్రాల మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం కల్పించి కొనుగోలు చేస్తుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి. టిఆర్ఎస్ నాయకులు గుండెగాని రాములు గౌడ్. గుండెగాని దుర్గయ్య. చెరుకు పరమేష్ తో పాటు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్‌ను కలిసిన జూకంటి

రాజపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కే కిషోర్ గౌడ్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ బుధవారం హైదరాబాదులోని బీసీ కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో బీసీల సమస్యలపైన చర్చించడం జరిగింది. బీసీల సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి కమిషన్ దృష్టికి తీసుకెళ్లడంతో వాటిపై బీసీ కమిషన్ సభ్యుడు సానుకూలంగా స్పందించడం జరిగింది .

### పొట్టి మర్రి వద్ద దీక్ష




రాజాపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజలదుష్ట గెజిట్ ను విడుదలచేయలని కోరుతు 113 వ రోజు బుధవారం చుట్టు ఉన్నగ్రామప్రజాల సమక్షనీ లో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష లో కలకుం ట్ల కొమురయ్య చల్లురిచిన్నపోచయ్య రమిడ్ల నరేందర్ నల్లఅశోక్ కటకం నగేష్ కటకం గణేష్ బల్లకౌసల్య బల్లగణేష్ లెల్లపాటినర్సి రెడ్డి శెట్టిరవి యస్. కె. హుసేన్ గుర్రం సిద్దిరాములు బేగంపేట గ్రామనీవసులు జిల్ల బాలనర్స్ గౌడ్ బత్తేంబలరాజు భోంద్దుల వెంకటేశం చేర్యాలశివయ్య ఎదునూరిప్రభాకర్ సిద్ధులు పాముసత్తయ్య ఆడేపు శ్రీశేలంమండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో పాల్గోన్న అన్ని గ్రామాల (జె.ఎ.సి) పాల్గొన్నారు

### కార్యకర్తలను పరామర్శించిన సంకినేని



పెన్‌పహాడ్, నవంబర్ 30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగుల పాటి అన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కార్యకర్తలు పశ్య జైహింద్ రెడ్డి, తండా ఎల్లయ్య, ఇసుకపల్లి రమణయ్య లను బుధవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పరమర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అదేవిధంగా ఇటీవల చనిపోయిన బిజెపి నాయకులు ముత్తినేని అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చుడం ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోకల రాములు, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి వెంకన్న, చేన్ను రమణారెడ్డి, సత్యమయ్య, జిల్లా నాయకులు ఎండి అబిడ్, సంధ్యాల సైదులు, బిట్టు నాగరాజు, కొప్పుల క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు సేవ చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యం

**తుంగతుర్తి, :** సమాజంలో ఉన్న ప్రతి పేదవాడికి సేవ చేయడమే లక్ష్యంగా ఆరాధ్య ఫౌండేషన్ పనిచేస్తుందని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రమాద బీమా పాలసీలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తమ సంస్థ ఇప్పటికే సమాజంలో ఉన్న పేదవారిని అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 8000 మందికి పోస్టల్ ప్రమాద బీమా పాలసీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి పేదవారి ఇంటికి ఆరాధ్య ఫౌండేషన్ సేవలు అందుతాయి అని అన్నారు. పేదవారితోపాటు అనారోగ్యానికి గురై నా వారిని ఆర్థికంగా కూడా సహాయం చేసేందుకు ఆరాధ్య ఫౌండేషన్ ఎల్లవేళలా పనిచేస్తుందన్నారు. సమాజంలో ఉన్న పేదలు. అనాథలు. దీర్ఘకాలికంగా అనారోగ్యంగా బాధపడుతున్న వారి కి సహాయం చేయడంలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న వడ్లమూడి వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ సూర్యాపేట డివిజన్ గౌని సురేష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏ కాలంలో రైతు రుణమాఫీ



**ఆలేరు టౌన్, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏ కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని టీపీసీసీ డెలిగేట్ మెంబర్, కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల అయిలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి లు అన్నారు. బుధవారం న స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం స్థాయి అధ్యర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. అలాగే రాష్ట్రంలో పోడు భూముల సమస్యను పరిష్కరించాలని అలాగే ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు రైతుబంధు పథకం ఇస్తున్నాం దానితో రైతులు చాలా సంతోశంగా ఉన్నారని అంటున్నారు కేసీఆర్ కానీ రైతుబంధు పథకం వందలు, వేల, ఏకరాలున్న తెరాస నాయకులకె రైతుబందు పథకం చాలా విధాలుగా సాయపడుతుందని అంతేకానీ నిజంగా వ్యవసాయం చేసుకునే 4,5,ఎకరాలు ఉన్న చిన్నా చితకా రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని ధరణి పోర్టల్ పెట్టి చాలా మందిని ఇబ్బందుల పాలు చేస్తుంది అని . అర్హులందరికీ ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఏకకాలంలో తమ అకౌంట్లో వేస్తుందని అన్నాడు. గతంలో వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఏకకాలంలో ఋణమాపి చేసి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుపై సంతకం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో , రాష్ట్ర నాయకురాలు బండ్రు శోభారాణి, టీపీసీసీ మెంబర్ ఆడేం సంజీవ రెడ్డి, యాదాద్రి మహిళా జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్ష లు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, కర్రే అజయ్, వాళ్లపు ఉప్పలయ్య, అంగడి ఆంజనేయులు, బండ్రు జహంగీర్, సంపత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక, రాజకీయ మార్పు కోసం యువకులు పాటుపడాలి



**సూర్యాపేట, ప్రభాతవార్త:**
సామాజిక మార్పు కోసం విద్యార్థులు, యువకులు పాటుపడాలి అని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి ధర్మార్జున్ పిలుపు నిచ్చారు.తెలంగాణ జనసమితి జన చైతన్య యాత్ర లో భాగంగా ఈ రోజు పిల్లల మర్రి, గాంధీనగర్ శివారు ప్రాంత కాలనీల విద్యార్థి,యువజనులతో ముఖాముఖి లో ధర్మార్జున్ పాల్గొన్నారు. ఈసందర్భంగా దర్మా ర్జున్ మాట్లాడుతూ యువకులు తమ వ్యక్తిగత జీవితం వృత్తులు చదువులు కొనసాగిస్తూనే సామాజిక రుగ్మతలకు వ్యతిరేఖంగా చైతన్యయు తంగా వ్యవహరించాలన్నారు. రాజకీయాలలో దిగజారుతున్న విలువలను పరిశీలిస్తూ రాజకీయాల మార్పుకోసం కృషిచేయాలని , మద్యం , డబ్బులు ,క్రికెట్ కిట్లు పంచి ఎన్నిక ల్లో లబ్ధి పొందే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ధర్మార్జున్ ఉద్బోధించారు. విద్య, వైద్యం ఉచితంగా అందరికీ అందించి . ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దృక్పథం వున్న రాజకీయాలను అనుసరించాలని అన్నారు.కొంత తమ పబ్బనీ గడుపుకోవడానికి భావోద్వేగాలను రెచ్చ గొట్టే యువతను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని తాత్కాలిక ఆకర్షణలకు లోను కాకుండా ప్రజాస్వామిక, లౌకిక దృక్పదం అలవరచుకోవాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బోమ్మగాని వినయ్ గౌడ్,నక్కసాయి, సంపత్,నవీన్,శశి మహేష్, సాదిక్ పాష , యాకూబ్ రెడ్డి, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన డిఎస్పి నాగభూషణం



**మద్దిరాల, నవంబర్ 30, ప్రభాతవార్త:**
బాలికల రక్షణ కోసం ఉన్నటువంటి చట్టాలను ఈ ఆపద వచ్చిన వెంటనే వందకు ఫోన్ చేయాలని డిఎస్పి నాగభూషణం కోరారు బుధవారం కేజీబీవీ పాఠశాలలో బాలికల చట్టాల అవగాహనలో కార్యక్రమంలో మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణ కోసం ఉన్నటువంటి చట్టాలను ఉద్యోగ అవకాశాలను బాలికలకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని చూపించారు బాలికల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు షీ టీంలు ఏర్పాటు చేశారన్నారు సైబర్ నేరాలకు పాల్పడితే 19 30 కాల్ చేయాలని సూచించారు సైబర్ నేరాలపై ప్రజలందరికో అవగాహన కలిగి ఉండాలని గ్రామ గ్రామాన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున ఎస్సై నర్సింగ్ వెంకన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

**తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త**
ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు కోరారు. బుధవారం యుటిఎఫ్ జాతా తిరుమలగిరికి చేరుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేస్తుందని చెప్పా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రోత్సహించడానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు తీసుకోబోయే నిర్ణయాల వలన కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కుటుంబాలకు పెన్షన్ గా ్యరంటి లేకుండా పోతుందని చెప్పారు. ఎన్‌పిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, కోశాధికారి వెంకట య్య, జిల్లా కార ్యదర్శి ఎన్.వెంకన్న తిరుమలగిరి మండల అధ ్యక్షుడు, కార్యదర్శి బిఎల్‌ఎన్.చార్యులు, రమేష్, లాలు,

## గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల కమిటీ ఎన్నిక

**మద్దిరాల, నవంబర్ 30, ప్రభాతవార్త:**



గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల కమిటీని బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉడత రవీందర్ రాష్ట్ర జిఎంపిఎస్ ప్రధాన కార్యదర్శి పాల్గొని కమిటీని వేయడం జరిగినది మండల అధ్యక్షునిగా గుండాల లింగయ్య యాదవ్ ఉపాధ్యక్షులుగా భూతం వీరయ్య యాదవ్ పచ్చిపాల దేవలింగం ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శులు కొమ్ము అశోక్ వల్లపు ఉప్పలయ్య లింగయ్య గౌరవ అధ్యక్షులుగా చెవిటి కొమరయ్య బోర సోమయ్య ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుండాల లింగయ్య మాట్లాడుతూ యాదవుల సంక్షేమం కోసం తన వంతు సహకారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మెరిట్‌పై ఎంబిబిఎస్ సీటు సాధించిన నేహ

**మేళ్ళచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త**



ఐడియల్ స్కూల్‌లో 10వ తరగతి వరకు చదువుకొని వనపర్తి గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన ఉల్లి నేహను అభినందించి ఎస్ఐ సురేష్ యాదవ్, కర స్పాండెంట్ సముద్రాల రమణకుమార్ ఆశీర్వదించి సత్కరించారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన నేహ తదుపరి ఎండి పూర్తి చేసి వైద్యరంగంలో రాణించాలని అన్నారు. మేళ్ళచెరువు గ్రామంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన తొలి బాలిక అని పేద కుటుంబంలో జన్మించి ఎంబిబిఎస్ సాధించడం మన గ్రామానికి గర్వకారణమన్నారు.

## యాదాద్రి సేవలో రాజపేట ఉప సర్పంచ్ దంపతులు



**రాజాపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:**
యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని బుధవారం రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప సర్పంచి బెజుగం రాజేశ్వర్ రాధిక దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మొదటగా వాహన పూజలు జరుపుకున్నారు. అనంతరం యాదాద్రి కొండపైన ప్రధానాలయంలో మూలవరులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అష్టోత్తర పూజలు జరిపారు. అనంతరం శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహమూర్తి ఇతర అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఉప ప్రధానార్చకులు అర్చక బృందం తీర్థ ప్రసాదాలు అందించారు.

## శ్రీకాళహస్తి శ్రీశైలంలో ప్రత్యేక పూజలు చేసిన జేఏసీ



**రాజాపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:**
రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల దుష్ట గెజిట్ ను విడుదలచేయలని కోరుతు జేఏసీ సబ్యులు113 వ రోజు బుధవారం, శ్రీకాళహస్తి, దేవస్థానం లో ఉన్న శ్రీకాళహస్తి ఈశ్వరుని జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవారిని దర్శించుకుని రఘునాథపురం అతి త్వరగా మండల కావాలని ఆలయంలో రాహు కేతు పూజ నిర్వహించడం జరిగింది అలాగే శ్రీశైలం, దేవస్థానం లో ఉన్న ,శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకుని ,ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించడం జరిగింది , ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జేఏసీ సబ్యులకు వేద ఆశీర్వచనం చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ సబ్యులు, యాదగిరిగుట్ట మండలం, చిన్న గౌరాయపల్లి ఉపసర్పంచ్ ఉప సర్పంచుల ఫోరం జనరల్ సెక్రెటరీ,గంజి పాండురంగం, రఘునాథపురం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సబ్యులు సామల భాస్కర్, జేఏసీ సబ్యులు నల్ల పాండు, చిన్న గౌరాయపల్లి వార్డు సబ్యులు కొంగరి రాజు, ఎక్కల్ దేవి చంద్రశేఖర్, నల్ల అభిరామ్ తదితరులు పాల్గొన్నారు,

## మంత్రి హరీష్ రావుకు సునీత కృతజ్ఞతలు

**యాదగిరిగుట్ట, నవంబర్ 30, ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట పట్టణంలో సాధారణ ప్రభుత్వ ఆసుపత్రి నుండి 100 పడకల ఆసుపత్రి మంజూరీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మంత్రి హరీష్ రావు ప్రభుత్వవైపు గొంగిడి సునీత మహేందర్రెడ్డి లకు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు బుధవారం వారు మాట్లాడుతూ మూడవ తేదీ ఫిబ్రవరి 2022న యాదగిరిగుట్టకు వచ్చిన మంత్రి హరీష్ రావుకు 100 పడకల ఆసుపత్రి కావాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా మంజూరీ అయిందని వారు అన్నారు.

## ప్రతి ఒక్కరు వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలి

**తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త**
వ్యాధి నిరోధక టీకాలను ప్రతి ఒక ్కరు వేయించుకోవాలని సిహెచ్‌వో బిచ్చునాయక్ చెప్పారు. బుధవారం మండల ంలోని తాటిపాముల గ్రామంలో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరు బుధ, శని రోజులలో గ్రామాలలో నిర్వహించే వా ్యధి నిరోధక టీకాలను గర్భిణీలు, శిశువులు తప్పకుండా వేయించుకోవాలని చెప్పారు. ఈ కార్య క్రమంలో సూపర్‌వైజర్ రామచంద్రు, సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు లక్షి ్మ, సునీత, స్వప్న, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌పై నుండి పడి మహిళ మృతి

*మట్టంపల్లి నవంబర్ 30 (ప్రభాతవార్త*



మండలంలోని మంచ్యాతండా గ్రామానికి చెందిన రమావత్ లలిత (30) వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌లో వడ్లు నింపుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి కిందపడి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మంచ్యాతండా గ్రామానికి చెందిన రూపావత్ శ్రీరాములు కూతురైన రమావత్ లలితకు దామరచర్ల మండలం గణేష్‌పాడ్ గ్రామానికి చెందిన రమావత్ నగేష్‌తో మూడు సంవత్సరాలక్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. 10 రోజుల క్రితం తన తల్లిగారి ఇల్లు అయిన మంచ్యాతండాకు రమావత్ లలిత వచ్చింది. మంగళవారం వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌లో వడ్లు నింపుతూ ట్రాక్టర్‌పై నుండి కింద పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త రమావత్ నగేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేరేడుచర్ల నుండి దాసారానికి రోడ్డు నిర్మాణం చేయాలి

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 30 (ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలకేంద్రం నుండి దాచారం గ్రామానికి రోడ్డునిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొదమగుండ్ల నగేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం ముకుందాపురం గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామసభలోమాట్లాడుతూ వివిధ గ్రామాలకు వెళ్ల రోడ్లు గుంతల మయంగా ఉన్నాయని, వాటిని నిర్మాణం చేయాలని కోరారు. మండలకేంద్రం నుండి దాచారం వెళ్ల రహదారిలో పెంచికల్‌దిన్న, కల్లూరు, ముకుందా పురం, ఎల్లారం, దాచారం వరకు గ్రామాలు ఉన్నాయని, రహదారి సౌకర్యాన్ని కల్పించాలని ఏకగ్రీవంగా వారు కోరారు. ఈ కార్య క్రమంలో నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, మండల సిపిఎం కార్యదర్శి సిరికొండ శ్రీను, కమిటిసభ్యులు నాగ సైదులు, కట్ట సైదులు, సోమయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల మహాసభ

*దామరచర్ల నవంబర్ 30 (ప్రభాతవార్త*



దామరచర్ల మండలకేంద్రంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం సిఐటియు 3వ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కార్డు చట్టాలను ఉప సంహారించుకోవాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 21 వేలు చేయాలని, పంచాయితీ కార్మికులు, వసతి గృహాలలో పని చేసే కాంట్రాక్ట్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులందరికీ డబల్ బెడ్‌రూంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం 15 మందితో నూతనకమిటిలను ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి.దయానంద్, ఎస్‌పి.సుభాని, పాపానాయక్, పల్లపు సైదులు, విజయ, అరవింద్, కరీమునీ న్సా తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా తిప్పన

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 30 (ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మిర్యాలగూడ జడ్పీటీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి నియామకయ్యారు.ఈమేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు సంవత్సరాల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. తిప్పన నియామకం పట్ల పలువురు టీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన అవసరం

- స్మార్ట్ ఫోన్ల వాడకంలో జాగ్రత్తగా ఉండాలి
- సోషల్ మీడియాలో వచ్చే ప్రతిదానిని నమ్మవద్దు
- విద్యార్థులకు పోలీసుల సూచన

*చింతలపాలెం నవంబర్ 30 (ప్రభాతవార్త*

సాంకేతికత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరస్తులు రెచ్చిపోతున్నారని, వారి బారిన పడకుండా ఉండాలని ఎస్ఐ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రతిభ పాఠశాలలోని విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకుకు సంబంధించిన వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు అడిగితే ఇవ్వద్దన్నారు. వాట్సాప్‌లో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్‌లను క్లిక్ చేయకూడదన్నారు. పెరిగిన టెక్నాలజీతో మోసాలు కొత్త రూపు సంతరించుకున్నాయని, ఈ తరహా నేరాలపై సరైన అవగాహన లేక చాలా మంది బాధితులుగా మారుతున్నారని పేర్కొన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు



సమాచారం ఇవ్వాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో చిన్న, పెద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫోన్, కంప్యూటర్ ఉపయోగించే సందర్భంగా చేసే తప్పుల వలన సైబర్ నేరగాళ్ల బారిన పడి చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏక కాలంలో రైతులకు రుణమాఫీ

*హుజూర్‌నగర్ నవంబర్ 30 (ప్రభాతవార్త*

నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న వివిధసమస్యలపై బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు అధ్యక్షతన ధర్నా, నిరసన నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల నుండి రైతుల పట్ల చిన్న చూపు చూస్తుందని, ఎలక్షన్‌లో ఇచ్చినటువంటి హామీలు రూ.1 లక్ష రుణమాఫీ ఏకకాలంలో అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులకు లాభం చేకూరుస్తుందని తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ చిన్నకారు రైతులు అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని కాబట్టి ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని,తెలంగాణలో రైతులకు ప్రకృతి వైపరీత్యాల వలన జరిగే నష్టాలకు పంట నష్ట పరిహారం అందించడం లేదని, రైతుబంధు పథకం చిన్న కారు రైతుల కన్న భూస్వాములకే మేలు జరుగు తుందని, రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర చెల్లిస్తే ఏ రైతు కూడా రైతుబంధు కోసం ఎదురు చూడరని, రైతుబంధు పేరుతో రూ.5 వేలు చెల్లిస్తూ పంటలకు అవసరమైన ఎరువుల ధరలను ప్రభుత్వం విపరీతంగా పెంచారని, గిట్టుబాటు ధర లేకపోవడం తో కౌలు రైతులు బలవన్మరణం చేసుకునే పరిస్థితులు ప్రస్తుతం తెలంగాణలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీరైతుల పక్షాన ఆందోళనల కార్యక్రమాన్ని మరింత ఉదృతం చేసి ప్రభుత్వంను గద్దె దింపడం ఖాయమన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, పిసిసి సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్‌కుమార్, త్రిపురం అంజన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, భూక్య మంజునాయక్, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, బాచిమంచి గిరిబాబు, పులిచింతల అంజిరెడ్డి, ఎడవెల్లి వీరబాబు, జక్కుల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో వేధించడం దారుణం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.శంకర్‌నాయక్**

*దామరచర్ల నవంబర్ 30 (ప్రభాతవార్త*

పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్న అధికార పార్టీ నాయకులు పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని వీర్లపాలెం గ్రామ సర్పంచ్ చల్లా అంజిరెడ్డితో పాటు ఉపసర్పంచ్ నాగునాయక్, మరి కొందరు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని వాడపల్లికి తరలించడంతో సమాచారం అందుకున్న శంకర్‌నాయక్ అక్కడకు చేరుకొని పోలీసులతో వాదనకు దిగారు. అనంతరం దామరచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం 2020లో యాదాద్రి పవర్‌ప్లాంట్ నిర్మిస్తున్న జెన్‌కో వారు రూ.4.20 కోట్లు, సిఎస్ఆర్ నిధులు మంజూరు చేశారని గ్రామసభలో తీర్మానించిన పనులకు అప్పటి కలెక్టర్ ఆమోద ముద్ర వేశారని, కానీ అభివృద్ధి పనులు జరిగితే తమ పార్టీ ఉనికి కోల్పోతుందన్న అక్కసుతోఅధికార పార్టీ నాయకులు అక్రమ కేసులు పెట్టి



కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను వేధిస్తున్నారని ఇది చాలా దారుణమని అన్నారు. త్వరలోనే అధికారులకు, అధికార పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్‌నాయుడు, సిపాయినాయక్, నాగరాజు యాదవ్, వసంత్‌కుమార్, తాళ్లపల్లి విజయ్, ఎంబి.సద్దాం, కృష్ణమాచారి, శ్రీనునాయక్ తదితరులున్నారు.

## సోమారంలో పౌరహక్కుల దినోత్సవం

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 30 (ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని సర్పంచ్ వాడపల్లి రమణ అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి స్వేచ్ఛ, సమానత్వానికి ఎన్నో అవకాశాలను హక్కుల రూపంలో కల్పించిందని వాటిని ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మధురవాణి, శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 30 (ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎనీపీ, సీపీఎస్‌లను రద్దు చేయాలి

అరవపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం, నూతన పెన్షన్ విధానం(సీపీఎస్) రద్దు చేయాలని టీఎస్‌యుటీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో టీఎస్ యుటీఫ్, ఎస్‌టిఎఫ్ఐ, ఆధ్వర్యంలో జీపు జాత కార్యక్రమంలోఆయన పాల్గొని మాట్లాడారు. నూతన విద్యా విధానం వల్ల బడుగు బలహీన వర్గాలకు విద్య అందదని అన్నారు.నూతన పెన్షన్ విధానం వలన ఉద్యోగ ఉపాధ్యాయుల కు చాలా ఇబ్బంది అన్నారు నూతన విద్యా విధానాన్ని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ జాతాలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్.కె సయ్యద్, ఎం వెంకన్న, జిల్లా ఎడిట్ కమిటీ సభ్యుడు చిలక రమేష్, వీఓటీటీ కన్వీనర్ డి. లాలు జాజిరెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్షులు బి. వీరస్వామి, ప్రధాన కార్యదర్శి డి బాలాజీ, సీనియర్ నాయకులు బి. శంబులింగం, కే.ఏబెల్ శశి కుమార్, నోముల వెంకటేశ్వర్లు, జె లింగస్వామి, వి సురేష్, చొల్లేటి వెంకటేశ్వర్లు, వి సురేష్, ఈ సంధ్యారాణి,, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉచిత శిక్షణ

మోతె, నవంబర్ 30, ప్రభాతవార్త:

మండల నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు మోతె గ్రామ సర్పంచ్ మెట్టు అలివేల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ స్వామి రామనంద తీర్థ సంస్థ ఆధ్వర్యంలో మోతె మండల కేంద్రంలో 18 సంవత్సరాలు నుండి 35 వయస్సు కలిగిన యువతి యువకులు పదవ తరగతి పాస్ అయిన వారు ఆధార్ కార్డ్ ,పదవ తరగతి మెమో, పాస్ ఫోటోలు, జిరాక్స్ లతో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ఎనీపీ, సీపీఎస్‌లను రద్దు చేయాలి

మోతె, నవంబర్ 30, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం, నూతన పెన్షన్ విధానం(సీపీఎస్) రద్దు చేయాలని టీఎస్‌యుటీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో టీఎస్‌యుటీఫ్, ఎస్‌టిఎఫ్ఐ, ఆధ్వర్యంలో జీపు జాత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన విద్యా విధానం వల్ల బడుగు బలహీన వర్గాలకు విద్య అందదని అన్నారు.నూతన పెన్షన్ విధానం వలన ఉద్యోగ ఉపాధ్యాయులకు చాలా ఇబ్బంది అన్నారు నూతన విద్యా విధానాన్ని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య, ప్రధాన కార్యదర్శి, ఎస్ అనిల్ కుమార్, మోతే మండల నాయకులు బండి పాపి రెడ్డి , వీరారెడ్డి, కార్యదర్శి దామళ్ళ నరేందర్, చిత్తరంజన్, లాలూ ,శ్రీనివాస్ ,ప్రసాద్ ,శైలజ ,శ్రీనివాస్ ,ఆనంద్ కిషోర్ ,రామారావు ,ఉపేందర్ ,కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా మహాపడి పూజ

బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త :



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పంజాల సురేష్ గురుస్వామి ఆద్వర ్యంలో మండల కేంద్రంలోని శివాలయంలో శివలింగానికి అభిషేకంతో పాటు అయ్యప్ప అభిషేకం, మహాపడి పూజ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం గురుస్వామి తల్లిదండ్రులైన పంజాల బాలమణి స్వామిలతో పాటు అత్తమామలు భువనగిరి లాలయ్య, ప్రమీలకు గురుస్వామి దంపతులు పాదపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, డిప్యూటి మేయర్ మోతె శ్రీలత, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు జిట్ట బాలకృష్ణారెడ్డి, పొటోల్ల శ్యాంగౌడ్, టిఆర్ఎస్ నాయకులు గోలి పింగల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అద్యక్షులు మల్లగారి శ్రీనివాస్ గుప్త, గురుస్వాములు శుక్లం, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, శ్రీశైలం,పొట్ట రామాంజనేయులు, సామల వేణు, రవి, నరేష్ పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**11వ రోజు కొనసాగుతున్న పటేల్ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పాదయాత్ర**

**48 వార్డులో కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర**

సూర్యాపేట, నవంబర్ 30, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో మెయిన్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి. విభజన సమయంలో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా సీఎం కేసీఆర్ మార్చాడని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని 7,48వ వార్డులో వార్డు వార్డుకు కాంగ్రెస్ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 48వ వార్డులో నిర్వహించిన పాదయాత్రలో కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో వార్డు మొత్తం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు వేతనాలు సరైన తేదీన రావట్లేదని నెలలో 15 తారీకు తర్వాతే వేతనాలు పడుతున్నాయని ఉద్యోగుల సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఏ ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయడం లేదని అన్నారు. కోట్ల రూపా యలతో అండర్ డ్రైనేజ్ నిర్మాణాలు చేపట్టి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ నిర్మాణ పనులు పూర్తి కాలేదని మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తుందన్నారు. మంత్రి అండదండలతో టిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా ప్రజల సొమ్మును దోచుకుంటున్నారన్నారు. ల్యాండ్ సాండ్ మైనింగ్ మాఫియా కు సూర్యాపేట అడ్డాగా మారిందన్నారు. అర్హులైన పేదలు 15 వేలకు మంది పట్టణంలో డబల్ బెడ్ రూమ్ కోసం కోసం దరఖాస్తు చేసుకుంటే మంత్రి జగదీష్ రెడ్డి కేవలం 192 ఇల్లు మాత్రమే పంపిణీ చేశాడని గతంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కాలనీ పేరుతో 4 వేలకు పైగా ఇండ్లను పంపిణీ చేసిందన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఇష్టా నుసారంగా కబ్జాలకు పాల్ప డుతున్నారని నాళాలు ఖాళీ స్థలాలు ఆక్రమణలు చేసు కుంటున్నారని నాళాల ఆక్రమణతో సూర్యాపేట పట్టణంలో చిన్న వర్షానికి కూడా ఇండ్లు మునిగి పోతున్నాయని తెలిపారు. మిషన్ భగీరథ నీళ్ల రాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మెయిన్ రోడ్ పై కార్యకర్తలతో కలిసి అరగంటసేపు ధర్నా నిర్వ హించారు. పోలీసులు వచ్చి ధర్నాను విరివింపజేసి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు కార్యక్రమంలో ఈర్ల వాసు, చైతన్య,వీరేందర్, శోభన్,కోటి మహిళా నాయకురాలు కున్నమ్మ, సంధ్య, పిడమర్తి కమలాకర్,ముదిరెడ్డి రమణ రెడ్డి,షేఫీ ఉల్లా,పాలవరపు వేణు,చొక్క య గౌడ్, స్వామి నాయుడు,ఫరూక్, గోపాలరెడ్డి, గట్టు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్,దింతి రెడ్డి సైదిరెడ్డి,నరేడ్ల సోమయ్య శ్రీకాంత్,మహర్షి, సిద్దు, సంజయ్, జహంగీర్, ధర్మ పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాల దొంగల అరెస్ట్: డిఎస్‌పి వెంకటేశ్వర్‌రావు

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 30 ప్రభాతవార్త

నల్లగొండ, సూర్యాపేట, హైద్రాబాద్ పట్టణాల్లోని వివిధ ప్రాంతాల్లో ద్విక్రవాహనాల దొంగతనానికి పాల్పడిన నలుగురు దొంగలను అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ అంధ్రప్రదేశ్‌లోని కృష్ణజిల్లా కంచికచర్లకు చెందిన అల్లాడి నాగమణి కంటేశ్వర్‌రావు, మేచర్ల రాములు, షేక్ షరీఫ్, గురజాల వినయ్‌లు సులభవంగా డబ్బులు సంపాదించి వ్యసనాలకు బానిసలుగా మారి డబ్బు సంపాదన కొరకు దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా సంచరిస్తున్న నలుగురు నిందితులను విచారించగా దొంగతనాలు వెలుగులోకి వచ్చాయన్నారు. మిర్యాలగూడలో 2, నేరేడుచర్ల-1, ఇబ్రహీంపట్నం-1



దొంగిలించిన ద్విచక్రవాహనాలతో పాటు సెల్‌ఫోన్ నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్ట చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. కేసును చేధించిన సిఐ నిగిడాల సురేష్,ఎస్ఐలు సుధీర్‌కుమార్, సైదిరెడ్డి, కృష్ణయ్య, ఎఎస్ఐ పి.వెంకటేశ్వర్లు, రామకృష్ణలను అభినందించారు.

# నోముల నర్సింహాయ్య వర్థంతిని విజయవంతం చేయాలి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 30:

దివంగత మాజీ శాసన సభ్యులు నోముల నర్సింహాయ్య రెండవ వర్థంతిని నేడు నిడమనూరు మండలం వేంపాడు స్టేజీ వద్ద ఘనంగా నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనని జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్‌లు పేర్కొన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజల కోసం నోముల నర్సింహాయ్య జీవితాంతం పోరాడిన గొప్ప పోరాట యోధుడన్నారు. నేడు నిర్వహించే నర్సింహాయ్య వర్థంతి కార్యక్రమానికి నోముల అభిమానులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు. అదే విధంగా నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ సలహాదారులు వెంపటి శంరయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి



సలహా దారులు వెంపటి శంకరయ్య, మలిగిరెడ్డి లింగారెడ్డి, కూరాకుల వెంక టేశ్వర్లు, తాటి సత్యపాల్, బహు నూతల నరేందర్, పిడిగం నాగయ్య,

సత్యపాల్,బహునూతల నరేందర్, పిడిగం నాగయ్య, రవినాయక్, బొల్లం రవి, గజ్జల శ్రీనివాసరెడ్డి, ఎన్నమల్ల సత్యం, పోషం శ్రీనివాస్‌గౌడ్, ఉర్లగొండ వెంకటయ్య, సురభి రాంబాబు, జాల పాపయ్య, పంగా లక్ష్మణ్, నడ్డి సత్యం, నక్క ముత్యాలు, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

**పీఈటీలకు టీషర్ట్స్ , క్యాప్స్ పంపిణీ:**

నోముల నర్సింహాయ్య వర్థంతి సందర్భంగా టీఆర్ఎస్‌వీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి బాల, బాలికల కబడ్డీ పోటీల్లో పీఈటీలకు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ టీషర్ట్స్, క్యాప్స్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్



రవినాయక్, బొల్లం రవి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నవ ల్ల సత్యం, పోషం శ్రీనివాస్‌గౌడ్, ఉర్లగొండ వెంకటయ్య, సురభి రాంబాబు, జాల పాపయ్య, పంగా లక్ష్మణ్, నడ్డి సత్యం, నక్క ముత్యాలు, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాద్యాయులైన వేళ

బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ హైస్కూల్‌లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాద్యాయులుగా, అధికారులుగా మారి తమ పాత్రలకు న్యాయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాద్యాయులు చిక్క కాశి విశ్వనాధ్, కరస్పా ండెంట్ మల్లగారి శ్రీనివాస్, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి: బిఎల్‌ఆర్



*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 30 ప్రభాతవార్త*

రైతుల భూములపై హక్కులు కల్పించడంలో ప్రభుత్వం ధరణి పేరుతో ప్రవేశపెట్టిన పోర్టల్ ద్వారా రైతులకు అన్యాయం జరుగుతుందని, దానిని వెంటనే రద్దు చేయాలని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ (బిఎల్‌ఆర్) అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట టిపిసిసి రేవంత్‌రెడ్డి ఇచ్చిన



పిలుపు మేరకు రైతు సమస్యలపై భారీగా పార్టీ శ్రేణులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగా ఏకకాలంలో రుణమాఫీ, పోడుభూములకు పట్టాలు, ప్రభుత్వ భూముల అనుభవదారులకు హక్కులు కల్పించడంతో పాటు నిషేధిత జాబితా నుండి తొలగించిన భూములకు పట్టాలివ్వడం తదితర రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన పోరాడు తుందన్నారు. అంతకు ముందు నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు వందలాదిగా స్థానిక హనుమాన్‌పేట ప్లైఓవర్ బ్రిడ్జి నుండి పార్టీ జెండాలను చేతబూని ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, వేములపల్లి ఎంపిపి పుట్టల సునిత, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, కొమ్మన నాగలక్ష్మి, మంత్రాల రుణాల్‌రెడ్డి, క్రికెటర్ జాని, చల్లా నాగలక్ష్మి వెంకన్న యాదవ్, గుంజ చంద్రకళ, పందిరి అనిత, లావూరి రవి, ఎంపిటిసిలు బెజ్జం సాయి, అవుల రజిత దేవేందర్ రెడ్డి, ఇజ్రాయిల్, సర్పంచులు బొడ్డు మల్లయ్య యాదవ్, బంటు కిరణ్, వలసాని పద్మ అర్జున్ యాదవ్, పాతకోటి మంగమ్మసైదులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు అజారుద్దీన్, సిద్దూనాయక్, నాయకులు ఎస్‌కె జిందా, ఇమ్రాన్, రెగట్టే రవీందర్‌రెడ్డి, సారెరెడ్డి శంకర్ రెడ్డి, ఫల్లీ, నాగరాజు యాదవ్, బొడ్డు నరేష్, సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం: శంకర్‌నాయక్

రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, రైతువ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. రైతు సమస్యలపై టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు నియోజక వర్గ కేంద్రంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి కలిసి అయన మాట్లాడుతూ రైతులకు ఏక కాలంలో రుణమాణి చేయడంతో పాటు అటవీ భూములకు హక్కులు కల్పించడంతో పాటు ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలన్నారు. అంతకు ముందు ఆర్డీఓ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు, రైతులతో ధర్నా చేపట్టి అనంతరం ఆర్డీఓ కార్యాలయ డిఎఓ రాధకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామ లింగయ్య యాదవ్, పార్టీ కార్యదర్శి బసవయ్య గౌడ్, మహబూబ్‌అలీ, మెరుగు శ్రీనివాస్, కందుల రామకృష్ణారెడ్డి, బొడ్డు వీరయ్య, మండల పార్టీ అధ్యక్షులు కాంతారెడ్డి, గాజుల శ్రీనివాస్, కిసాన్‌సెల్ నాయకులు మేడ సురేందర్‌రెడ్డి, అవుల బక్కారెడ్డి, తలకొప్పుల సైదులుమాదిగ, తమ్మన్న, కంచుగంట్ల లింగయ్య యాదవ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### త్రిపురారం:

రైతు సమస్యల పరిష్కారం కొరకు టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అద్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన 8ఏళ్లలో రైతులకు చేసింది ఏమిలేదని, రైతుల భూములకు హక్కులు కల్పించలేకపోయిన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిటిసి గట్టు యాదగిరి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, కృష్ణ, బాలకృష్ణ, వెంకట్‌రెడ్డి, అంజిరెడ్డి, సోమయ్య, బీకునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి: కుందూరు జయవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 30:*

గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ధరణి పోర్టల్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రమైన హాలియాలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో రైతాంగ వ్యతిరేక విధానానలు నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ధరణి అస్థవ్యస్థంగా ఉందని, పేదలకు ఇచ్చిన భూములను ధరణి పేరుతో లాక్కుంటున్నారన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా గిరిజనులకు, అటవీ అధికారులకు మధ్య వైషమ్యాలు పెంచుతున్నారని ఆరోపించారు. అంతకు ముందు భారీ ర్యాలీ నిర్వహించారు. ధర్నా కారణంగా ట్రాఫిక్ జాం స్థంభించిపోయింది. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, జెడ్‌పీటీసీ నందికొండ రామేశ్వరీ, వైస్ ఎంపీపీ మాలే అరుణ





సత్యనారాయణరెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, పబ్బం గిరి గౌడ్, సర్వయ్య, బుచ్చిరెడ్డి, అంకతి సత్యం, కృష్ణానాయక్, కోట నాగిరెడ్డి, కృష్ణామాచారి, శంకర్‌నాయక్, సర్వయ్య, బాలునాయక్, పగడాల నాగరాజు, పొదిల కృష్ణ, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, శాగం పెద్దిరెడ్డి, యడవల్లి నరేందర్‌రెడ్డి, పాండరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, స్వాతి, జూపల్లి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, సైదులు, పాండునాయక్, కుందూరు రాజేందర్‌రెడ్డి, పల్లవురెడ్డి, సాగర్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జంగయ్య, నెర్మటి వెంకట్‌రెడ్డి, భానుచందర్‌రెడ్డి, రావుల శ్రీను కుంటిగొర్ల శ్రీను, నకిరేకంటి సైదులు, దేవేందరర్‌రెడ్డి, మోహన్ నాయక్, విష్ణు వర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముని నాయక్, హనుమంతరెడ్డి, సర్థార్‌నాయక్, మురళి, సతీష్, కొల్లు వెంకట్‌రెడ్డి, నాగరాజు, శివాజీ, అజ్జు. చందునాయక్, కమతం రామాంజి రెడ్డి, ఏసురాజు, సాజిద్, వినయ్, మురళి, మహేష్, రత్నం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా అంజనేయస్వాముల పాదయాత్ర

*త్రిపురారం, నవంబర్ 30 ప్రభాతవార్త*

అంజనేయస్వామి మాలాదారణ చేసిన స్వాములు గురుస్వామి పాండు అధ్వర్యంలో మండలకేంద్రం నుండి మద్దిమడుగు వరకు నిర వ్వహించే పాదయాత్రను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంత్యంత భక్తిలతో లోకకళ్యాణార్థం ప్రతి ఏడాది మాలదారణ చేపడుతున్నట్లు తెలిపారు. అయన వెంట స్వాములు నగిరె శ్రీనివాస్, అంజనేయులు, సైదులు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## అలయ పునర్నిర్మాణానికి విరాళం

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 30:*



అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి పునర్నిర్మాణంలో భాగంగా అలయ అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన గుండా రామ చంద్రయ్య అల్వమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు గుండా లచ్చయ్య, గుండా కృష్ణయ్య, గుండా రమేష్‌లు 3లక్షల 116 రూపాయలను అందజేశారు. ఈసందర్భంగా కమిటీ చైర్మన్ సీఐ అర్కపల్లి అంజనేయులు, గ్రామ సర్పంచ్ యడవల్లి సుధారాణినాగరాజు, కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అలయ పునర్‌నిర్మాణం కోసం జరుగుతున్న పనులను తెలుసుకొని విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట గోపనబోయిన లింగయ్య, జానపాటి రామలింగయ్య, బైరు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కృష్ణవేణి విద్యార్థులు

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 30:*




నల్లగొండలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలో హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్తులు మహితరుణ్ 10వ తరగతి, యువ లక్ష్మణ్ 9వ తరగతి, మంజునాథ్ 8వ తరగతిలు జిల్లా ప్రథమ స్థానం సాధించి బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశాంస పత్రాలను అందుకున్నారు. అదే విధంగా వచ్చే నెలలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు నిమ్మల లక్ష్మారెడ్డి, జలంధర్‌రెడ్డి, అలుగుల వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## దివ్యాంగ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త*



దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ హబీ బ్‌మియా అన్నారు. బుధవారం తెలంగాణ దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో అయన మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగుల బదిలీ పాలసీ, అంతర్గత కేటగిరి మార్పు తదితర సమస్యలతో పాటు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సంబంధిత మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి కోల సైదులుముదిరాజ్, జాగృతి సెక్రటరీ ఎంపిడిఓ శ్రీనివాస్‌లున్నారు.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

*త్రిపురారం, నవంబర్ 30 ప్రభాతవార్త*

రైతులు వ్యవసాయ విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని సంస్థ అభివృద్ధికి పాటుపడడంతో పాటు నాణ్యమైన సేవలను పొందాలని త్రిపురారం విద్యుత్ ఎఇ ఎన్.రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ చార్జీలు ప్రతి మోటర్‌కు ఏడాదికి రూ.360లు మాత్రమే చెల్లించాలని, అయినప్పటికీ వినియోగ దారులు బిల్లుల చెల్లింపులో తాత్సారం చేస్తున్నారన్నారు. సంస్థ మీది-మాది అనే భవనంతో వినియోగదారులు సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రతి విద్యుత్ ఉద్యోగి తమకు కేటాయించిన విధులతో పాటు సంస్థ అర్థిక వనరుల పెంపు కూడా ముఖ్యమైనదని, అందుకు వినియోగదారులు సహకరించి ఈనెలాఖరి లోగా విద్యుత్ బిల్లులు చెల్లించాలన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

*తుంగతుర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త:*

రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ గుడిపాటి నర్సయ్య అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు టీపీసీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన రైతుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పట్టాదారు హక్కులకు భంగం కలిగించేలా ధరణి పోర్టల్ అనే ఒక నిలకడలేని పోర్టల్ ను టీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చి రైతులకు ఉరితాడు బిగించిందని అన్నారు. ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించకుండా, రైతు రుణమాఫీ చేయకుండా, రైతు బీమా, రైతుబంధు బాధితులకు న్యాయం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల లక్ష్మి, సర్పంచులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్, అవిలమల్లు, నరేష్, సుధాకర్, లింగయ్య, సత్యనారాయణ, సుధాకర్రెడ్డి, రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వలసల పర్వం

## బారీగా టిఆర్ఎస్‌లోకి చేరికలు

*అడ్డగూడూర్, నవంబర్ 30 ప్రభాతవార్త :*

ఇటీవల అడ్డగూడూర్ మండలం నుండి అధికార తెరాస పార్టీలోకి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆద్వర్యంలో వివిద పార్టీల నుండి తెరాసలోకి బారీ చేరికలు జరుగుతున్నాయి. బుధవారం మండల కేంద్రానికి చెందిన సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మాజి సర్పంచ్ గుత్త వినోద్, మహిళా మండలి అధ్యక్షురాలు వీరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలెంల సురేష్, అబ్బులు, దేవయ్య, బిఎస్పి పట్టణ అధ్యక్షులు పాండు, ఇతర 50 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే నివాసంలో తెరాసలో చేరారు. చేరినవారందరికి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దీంతో మండలంలో అధికార పార్టీకి ఎదురులేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు



కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, మాజి ఏఎంసి చైర్మన్ మహేందర్‌నాద్, మండల ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, అడ్డగూడూర్ సర్పంచ్ త్రివేణి, మండల నాయకులు అశోక్ గౌడ్, దేవగిరి, వెంకట్‌రెడ్డి, కిరణ్, నరేష్, సింహాద్రి, అరవింద్, జనార్ధన్, మహేందర్, బాబు మహాజన్ తదితరులు ఉన్నారు.

# ఎస్సి,ఎస్టి, బిసిల రాజ్యస్థాపనే లక్ష్యం

*వలిగొండ, నవంబర్ 30 ప్రభాతవార్త :*



తెలంగాణ గడ్డమీద 3 కోట్ల కోట్ల మంది ఎస్సి,ఎస్టి, బిసిల రాజ్యస్థాపనే లక్ష్యంగా దళిత శక్తి ప్రోగ్రాం పనిచేస్తుందని డిఎస్‌పి మండల అధ్యక్షులు రాఖేష్ మహారాజ్ అన్నారు. బుధవారం తెలంగాణలో దళిత శక్తి ప్రోగ్రాం ఆద్వర యంలో నిర్వహిస్తున్న 10000 కిలోమీటర్ల స్వరాజ్య 6000 కిలో మీటర్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో డిఎస్‌పి మండల కమిటి ఆద్వర్యంలో 5 కిలోమీటర్ల సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదరి ్శ ప్రవీణ్ మహా రాజ్, కార్యదర్శి కృష్ణ మహారాజ్, గౌరవాధ్యక్షులు ఉప్పలయ్య, నాయకులు మురళి నవీన్, వెంకటేశ్, నందికేశ్వర్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

*బొమ్మలరామారం, నవంబర్ 30 ప్రభాతవార్త :*

మండలంలోని ప్రతీ గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని భువనగిరి ఏసిపి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో తన బృందంతో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను సీజ్ చేయడం జరిగిందని, అలాగే బెల్ట్ షాప్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. డయల్ 100 ఫోన్ చేస్తే పోలీసులు వెంటనే స్పందిస్తారని ప్రతీఒక్కరూ తమ ఫోన్‌లలో 100 నెంబర్‌ను సేవ్ చేసుకోవాలన్నారు. 100కు డయల్ చేయడం ద్వారా మీ సమస్య వెంకటే పరిష్కారం అవుతుందని తెలిపారు. ఆయన వెంట ముగ్గురు సిఐలు, ఆరుగులు ఎస్సైలు, 132 మంది ఆర్మ్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మాటూరి

*భువనగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త :*



తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా యాదాద్రి భువన గిరి జిల్లా భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామానికి చెందిన మాటూరి బాల్ రాజ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నల్ల గొండ పట్టణంలో ఏచూరి గార్డెన్‌లో నిర్వహించిన రైతుసంఘం రాష్ట్ర మహా సభల్లో ఈ ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థి ధశ నుండి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ భువనగిరి డివిజన్ కార్య దర్శిగా, అద్యక్షులుగా, రాష్ట్ర కమిటి సభ్యులుగా కల్లు గీత కార్మిక సంఘం భువనగిరి డివిజన్ కార్యదర్శిగా తదితర హోదాలు నిర్వహించి ఎన్నికయ్యారు. సుదీర్ఘ గీతా కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించారు. అలాగే రాష్ట్ర కమిటి సభ్యులుగా జిల్లాకు చెందిన మేక అశోక్‌రెడ్డి, మంగ నర్సింహులు, మేక అశోక్‌రెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, చీలిక అలివేలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు, తాగునీరు, చిన్ననీటి వనరులైన పిల్లాయిపల్లి, దర్మారెడ్డిపల్లి, బునాదిగాని కాల్వ, బస్వపురం ప్రాజెక్టు రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలపై పోరాడతానన్నారు.

# కులాల పేరుతో దూషిస్తే నేరగ్రస్తులవుతారు

*వలిగొండ, నవంబర్ 30 ప్రభాతవార్త :*



కులాల పేరుతో దూషిస్తే వారు నేరస్తులు ఆవుతారని తహాశీల్దార్ గణేష్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని నాతళ్లగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉలిపె మల్లేశం అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎస్సి,ఎస్టి అనే తేడా లేకుండా కలిసి మెలసి జీవించాలని, అగ్రవర్ణాల వారు కులం పేరుతో దూషించడం, పెత్తనం చలాయించడం, గుడిలో, బడిలో అన్ని రంగాల్లో కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వర్, ఎంఏఓ అంజనీదేవి, ఎంపిఓ కేధారేశ్వర్, వార్డెన్ సునీల్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ యశోధ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫలసాయంపై అన్నదాతలు దృష్టిసారించాలి

## ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి

*గుండాల, నవంబర్ 30 ప్రభాతవార్త :*



తక్కువ పెట్టుబడితో అధిక ఫలసాయం పొందే పంటలవైపు వ్యవసాయ రైతంగాం దృష్టిసారించాలని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఆయిల్ పంటల సాగుపై నిర్వహించిన రైతుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నూనె తయారి విలువలు తగ్గిపోతున్నాయని ప్రత్యామ్నాయ మార్గాలుగా ఆయిల్‌పంటల సాగును సేద్యం చేసి అధిక దిగుబడులు పొందాలన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఈ విషయంలో రైతులను చైతన్యం చేయాల్సిన అవసరం వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అదికారి అన్నపూర్ణ, ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి, పాల అబ్బులు, ఎంపిటిసిలు బొగు శ్రీశైలం, కుంచాల సుశీల,మండల రైతు సంఘం కన్వీనర్ గడ్డమీది పొందరి, ఏఓ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలి

*బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త :*

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న రసాయన పరిశ్రమలను తొలగించే వరకు ధర్నాను కొనసాగిస్తామని గ్రామ కాలుష్య నిర్మూలన సమితి నాయకులు పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు పరిధిలోని రసాయన పరిశ్రమల వద్ద చేపడుతున్న నిరాహార దీక్షలు బుధవారం 27వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన పరిశ్రమలను శాశ్వతంగా తొలగించే వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ సుర్వి వేణు గౌడ్, దేవ స్థాన కమిటి చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు పెంటబోయిన ఎట్టయ్య, నాయకులు కడెం పాంటు, బొబ్బిలి అంజనేయులు, బండమీది బాల్‌నర్సింహ గౌడ్, జహంగీర్, బద్దం లక్ష్మారెడ్డి, కడెం కిరణ్‌కుమార్, కనకబోయిన శ్రీరాములు, ఏర్పుల ముత్యాలు, చెరుకు బాస్కర్ గౌడ్, జెగిని అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితున్ని సన్మానించిన మిత్రులు

*వలిగొండ, నవంబర్ 30 ప్రభాతవార్త :*



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పోలు నాగయ్య ఆర్టిసిలో ఉద్యోగం చేస్తూ పధవి విరమణ పొందగా అతని క్లాస్‌మేంట్స్ నాగయ్య దంప తులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, బొలగాని బిక్షపతి, నూనె బాస్కర్, కొమురెల్లి నాగిరెడ్డి, పడాంకుశం వెంకటేశ్వర్లు, అబ్దుల్ సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# గీత పనివారలసంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త*



డిసెంబర్ 9, 10 తేదీలో, మీగూడలో జరిగే గీత పనివారల సంఘం ది ్వతీయ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రా ్రష్ట కార్యవర ్గ సభ్యుడు పాలకూరి బాబు కోరారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో సిపిఐ మహాసభల కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర ్యం వచ్చి 75 సంవత్సరాలు ఐనా నేటికి గీత కార్మికుల పరిస్థితి, జీవన విధానం అస్తవ్యస్తంగా ఉందన్నారు. గీత వృత్తిదారులకు వృత్తి పెన్షన్‌గా నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, కార్పోరేషన్లకు రూ.1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. కల్లు గీత వృత్తిని పరి శ్రమగా అభివృద్ధి చేయాలని, తాటి, ఈత చెట్ల పొలాలు పెంచుకునేందుకు హరితహారం కింద భూములు కేటాయించాలని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న డీఫారెస్ట్ భూములలో తాటి, ఈతచెట్లను ప్రభుత్వమే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమకంలో తెలంగాణ వ ్యవసాయ కార్మిక సంఘం ప్రదాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత ్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చి లకరాజు శ్రీను, నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, ఉదర వెంకన్న, అయిల నాగేశ్వరరవు, పర్సనబోయిన వెంకన్న, రవినాయక్ పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో చరిత్రను వెలికిసేందుకు బృహత్తర కార్యక్రమం

## బృహత్తర కార్యక్రమం

### -మన ఊరు-మనచరిత్రపై విద్యార్థులకు అవగాహన

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త*

కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన ఊరు-మన చరిత్రపై ప్రిని ్సపల్ వెంకటరమణ అధ ్వర్యంలో బుధవారం అవగాహన సదసు ్స నిర్వహించారు. అనంతరం జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ కృషకౌండిన్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అయన మాట్లాడుతూ కమిషనర్ అఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ అదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో గ్రామానికి చెందిన చరిత్రను వెలికితీసేందుకు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని, అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యనభ్యసిస్తు ్తన్న విద్యార్థులు తమ గ్రామానికి సంబంధించిన రాజకీయ అర్థిక సామాజిక సాంస్కృతిక అంశాలకు సంబంధించిన అంశాలు పరిశోదన చేసి తమ గ్రామ చరిత్రను బయటకు తీసుకరావాలన్నారు. తెలుగు లేదా ఇంగ్లీష్ భాషలో డాక్యుమెంట్ తయారు చేయాలన్నారు. ఉపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ



అవతరణ తరా ్వత గ్రామాల చరిత్రను రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మన చరిత్ర కళాశాల కో-అర్డి నేటర్‌పొలిటికల్ సైన్స్ లెక్చరర్ సునంద, కళాశాల సిబ్బంది డాక్టర్ బిక్షమయ్యగౌడ్, నర్సి ంగ్ కోటయ్య, పిడి ప్రాన్సి స్,తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులుగా వెంకన్న, మనోజ్

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి సభ్యులుగా మిర్యాలగూడ డివిజన్ రిపోర్ ్టర్ గుండెపూరి వెంకన్న(అంధ్రప్రభ), ఎబిఎన్ రిపోర్టర్ ఎలుగుపల్లి(అంధ్రజ్యోతి)ఎలుగుపల్లిమనోజ్‌కుమార్‌లను ఎ న్నుకున్నారు. ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన అ సంఘం రాష్ట్ర మహాసభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు అయూబ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా ్డడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, హెల్ ్తకార్డులు జారీచేసి, అన్ని కారో ్పరేట్ అసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని తెపారు

## రైతు సమస్యలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

*కోదాడ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త*

రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయం పండుగలా చేస్తామని చెప్పి ఆచరణలో అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా జరగనన్ని రైతుల ఆత్మహత్యలు తెలంగాణలో జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒకేసారి రైతులకు రుణమాఫీ చేసి రైతులను ఎన్నో విధాలుగా ఆదుకున్నామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రుణమాఫీ లేదని, గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. బ్యాంకులో రైతులకు అప్పులు కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరణి వచ్చిన తరువాత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పోడు భూముల సమస్యలను



పరిష్కరించడంతో పాటు అసైన్డ్ భూములలో కబ్జాలో ఉన్న రైతులందరికీ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య, నాయకులు పందిరి నాగిరెడ్డి, పాపయ్య, గోపాల్‌రెడ్డి, యాదగిరి, చింతలపాటి శ్రీను, మంగమ్మ, వెంకటాచారి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

*అనంతగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త*

పౌర హక్కుల దినోత్స వం సందర్భంగా మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, చదువు లేక దళిత, గిరిజన ప్రాంత ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక పథకాలకు దూరమవుతున్నారన్నారు. భారత రాజ్యాంగం నందు పొందుపర్చిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని ఆయన తెలిపారు. ఆధార్, రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, ప్రభుత్వ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీ అవసరాలను అర్జీ రూపంలో తీసుకుని కార్యాలయానికి వచ్చిన వారికి చట్ట పరిధిలో మీకు న్యాయం చేయగలమని ఆయన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన విషయాలను ఉపయోగించుకుని



ప్రతి ఒక్క పేద విద్యార్థి అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మించబోయే మరుగుదొడ్ల వివరాలను, ఇంకుడు గుంతలు తదితర అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెల్లూరి లీలావతి, ఎఎస్ఐ రమేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంటల నమోదు కార్యక్రమం

*చండూరు రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

మండల పరిధిలోని చామలపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారిణి వై. సుచరిత క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో వేసిన పంటలు పత్తి, వరి కోత దశలో ఉన్నాయని, పంటలను కోసిన వెంటనే వరికొయ్యలు, పత్తి కొయ్యలను పీకివేసి దూరంగా వేసి తగలబెట్టాలని రైతులకు సూచించారు. యాసంగి సీజన్‌లో వరి వేసే రైతులు తప్పనిసరిగా ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణాధికారులకు సాగు చేసినటువంటి పంటల వివరాలు పంట బుకింగ్ సైట్‌లో నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. రైతులంతా ఏఈవోలు పంటలు నమోదు చేసేటప్పుడు తప్పకుండా ఏమి పంట వేశారో, ఏ రకాలను వేశారో అనే విషయాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఇది పంటల కొనుగోలు సమయంలో కీలకంగా మారుతుందన్నారు. అదే విధంగా పిఎం కిసాన్ లబ్దిదారులు అంతా తప్పకుండా ఈ కెవైసి చేయించుకోవాలని కోరారు. ఈ కర్యాక్రమంలో మండల వ్యవసాయాధికారి మల్లేష్, కీర్తి, ఏఈవోలు భార్గవి, నిఖిల్‌కుమార్, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు కాటం దేవేందర్, మేక భాస్కర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు చేరిక

*తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండంలోని వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుంగర్తి ఎమ్మెల్యే గాదరి కిశోకుమార్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఎల్లంల అశోక్, కడారి మల్లేష్, వెంకన్న, మూల వీరారెడ్డి, ముత్త య్య, లింగయ్యతో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీ లోకిఆహ్వానించారు.

## ఉచిత బస్‌పాస్‌లు అందజేత

*తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థిని విద్యా ర్థులకు ఉచితంగా బస్‌పాస్‌లను అందజేయడానికి జగదంబ టి స్టాల్ యజమాని ఆర్‌పి కాలియా వివిధ గ్రామాలకు చెందిన 30 మ ంది విద్యార్థులకు బుధవారం ఉచిత పాస్‌లు అందజేశారు. ఈ బస్‌పాస్‌లు సంవత్సరం పాటు ప్రయాణించేందుకు వీలుగా ఆర్ ్టసి 30 మందికి ఉచిత బస్‌పాస్‌లకు డబ్బులను దాత కాలియా చెల్లించారు. ఈ కార ్య క్రమంలో ఆర్టీసి సిబ్బంది అనంతు శ్రీనివాస్‌గౌడ్, చల్ల యాకూబ్‌రెడ్డి, బోయినపల్లి క్రిష్ణయ్య తదితరులు పాల్గొనా ్నరు.

## మానవత్వం చాటుకున్న ఆర్టీసి సిబ్బంది



*తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త*

హైద్రాబాద్ 2 డిపో ఆర్ ్టసి డ్రైవర్ జలంధర్ కండక్టర్ విజయ ఎప్పుడు మర్చిపోయినా బా ్యగును అతనికి అందే వి ధంగా చేశారు. వివరాల్లోకి వెళితే హైద్రాబాద్ నుండి తొర్రూర్‌కు వస్తున్న బస్సులో చిన్న వంగర గ్రామానికి చెరెదిన ప్రయాణీకుడు బుధవారం బస్సు ఎక్కి చిన్న వంగర గ్రామం వరకు టికెట్ తీసుకున్నాడు. మోత్కూర్‌లో బస్సు ఆపగా అతను బస్సు దిగాడు. బస్సు వెళుతున్నపుడు ఎక్కక పోవడంతో బస్సులో బ్యాగ్‌ను మరిచిపోయాడు. మోత్కూర్ ఆర్టీసిలో ఉద్యోగ రీత్యా విధులు నిర్వహిసు ్తన్న పాయింట్ కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్‌ను సం ప్రదించగా తిరుమలగిరిలో ఆర్టీసి పాయింట్ కంట్రోలర్ చల్లా యాకూబ్‌రెడ్డికి ఫోన్ చేయగా ప్రయాణీకుని బ్యాగును యాకూబ్‌రెడ్డికి అప్పగించారు. బ్యాగులో రూ.4,500లతోపాటు కొన్ని కీలక పత్రాలు కలిగిన బ్యాగును ప్ర యాణీకునికి అందజేశారు. ప్రయాణీకుడు బా ్యగును తీసకుని ఆర్టీసి కండక్టర్, డ్రైవర్, పాయింట్ కంట్రోలర్‌లకు నమస్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు. పాయింట్ క ంట్రోలర్ యాకూబ్‌రెడ్డి మాట్లా ్డడుతూ ప్రజలందరు ఆర్టీసిలో ప్రయాణం చేయడం వలన సురక్షిత ప్రయాణం, వస్తులకు భద్రత ఉంటుందని తెపారు.

## మృతుని కుటుంబానికి రూ.5వేల అర్థిక సహాయం

*వేములపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త*

వేములపల్లి ్ల మండలం మొల ్కపట ్నం గ్రామానికి చెందిన పాలకూరి బుచ్చగౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషంయ తెలుసుకున్న సర్పంచ్, టిఅర్ఎస్ మండల పార్ ్టఅధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని భార్య నర్స మ్మకు రూ.5వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. అయన వెంట నాయకులు ప్రజాప్రతినిధులు కానుగు రాములు, పందుల సైదులు, బొమ్మగాని సైదులు గోపాల్, వెంకటయ్య, సతీష్, శేఖర్ వెంకటరమణ, నాగరాజు, నాగయ్యలున్నారు.

# రక్తమోడుతున్న మాల్ మర్రిగూడ రహదారి

### రహదారి మరమ్మత్తులతో ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు

*మర్రిగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

మాల్ - మర్రిగూడ రహదారి విస్తరణలో భాగంగా ప్రయాణీకులు, వాహనచోదకులకు ప్రాణహాని కలిగిస్తున్న సంఘటనలు నిరంతరం కొనసాగుతున్నాయి. గత ఏడాదికి పైగా రోడ్డు విస్తరణ పనులను చేపడుతున్నప్పటికీ పనుల్లో జాప్యం జరుగుతుండడంతో వాహన చోదకులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇందులో భాగంగా రోడ్డుపై పనిచేస్తున్న ఒక ట్రిప్పర్ బుధవారం బైక్‌పై ప్రయాణిస్తున్న వాహనదారుడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో పనులు చేపట్టిన గుత్తేదారుడు రజనీబాబు పనుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రయాణీకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎదురెదురుగా ప్రయాణిస్తున్నప్పుడు పనులతో దుమ్ము లేవడంతో ప్రయాణీకులు ప్రమాదాలకు లోనవుతున్నారు. గత సంవత్సర కాలం నుండి చేపట్టిన పనులు కూడా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చొరవతో పనులు చేపట్టినట్లు సదరు కాంట్రాక్టర్ రజనీబాబు ప్రభాతవార్తతో తెలిపారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో బిల్లులు



చెల్లిస్తేనే త్వరితగతిన పనులు చేపడతామని కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించడం ప్రయాణీకులకు ప్రాణసంకటంగా మారింది. ఇందులో భాగంగా బుధవారం చోటుచేసుకున్న ప్రమాదం నిదర్శనమని చెప్పవచ్చు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సంవత్సరానికి పైగా 1.50 కిలోమీటర్ దూరం పనులు నిలిచిపోవడంతో పూర్తి స్థాయిలో ప్రజలు, వాహనచోదకులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. తక్షణం అధికారులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్పందించి ప్రమాదాలు చోటుచేసుకోకుండా తక్షణమే విస్తరణ పనులు చేపట్టాల్సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఉన్నదని మాల్ మార్కెట్, మర్రిగూడ మండలాల ప్రజలు సంబంధిత అధికారులకు విన్నవించుకుంటున్నారు. లేని పక్షంలో కాంట్రాక్టర్‌పై తీవ్ర ఆందోళన చేసేందుకు ప్రజలు సిద్దమవుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

# ఆర్టీసి బస్టాండ్‌లో కనుమరుగవుతున్న మౌళిక సదుపాయాలు

*మర్రిగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణీకులకు మౌళిక వసతులు కనుమరుగవుతున్నాయి. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్‌టిసి డిపోలకు సంబంధించిన బస్సులు అప్పుడప్పుడు ఇక్కడి నుండి ప్రయాణిస్తాయి. అయినప్పటికీ మాల్ నుండి ఉదయం 6:30 గంటలకు నల్లగొండకు బయలుదేరిన బస్సు 11:30 గంటలకు నల్లగొండ వరకు ప్రయాణించడానికి ఒక్క బస్సు కూడా లేకపోవడం గమనార్హం. ఆటోలు, ప్రైవేట్ వాహనాలు లేకపోతే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల పరిస్థితి ఆగమ్యగోచరం. అయితే మర్రిగూడ బస్టాండ్‌లో గత రెండు సంవత్సరాలుగా ప్రయాణీకులకు మరుగుదొడ్లు, పరిశుభ్రత వాతావరణం, తాగు నీరు వంటి మౌళిక వసతులు కరువయ్యాయి. నాడు మర్రిగూడ బస్టాండ్ భూమిని ఉచితంగా దానం చేసినటువంటి దాతలను మర్చి కనీసం నెలకు రూ. 30 వేలకు పైగా అద్దెలు తీసుకుంటూ ఇక్కడ మౌళిక వసతులు చేపట్టడం లేదు. దీనిపై ఒక సంవత్సరానికి పైగా ప్రైవేట్ వాహనదారులకు కబ్జాకు అడ్డాగా



మారింది. నల్లగొండ రీజనల్, డిపో మేనేజర్‌లకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆపత్కాలంలో మాత్రం గ్రామ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్ బస్టాండ్ పరిధిలో చిన్నా చితక పనులను గ్రామపంచాయితీ నిధులతో చేపట్టి ప్రయాణీకులకు అండగా నిలుస్తున్నారని ప్రయాణీకులు తెలిపారు. తక్షణమే డిపో మేనేజర్ స్పందించి మర్రిగూడ బస్టాండ్ పరిధిలో నుండి మర్రిగూడ నుండి నల్లగొండ వరకు ఉదయం వేళల్లో బస్సుల సౌకర్యం కల్పించాలని ఉద్యోగులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి: సిలివేరు విష్ణు

*మర్రిగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని టిఆర్‌ఎస్‌వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిలివేరు విష్ణు అన్నారు. బుధవారం మండల పరిధిలోని భట్లపల్లి, తమ్ముడపల్లి పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్లపల్లి పాఠశాలలో 15 రోజుల క్రితం ఉపాధ్యాయురాలు చైల్డ్ కేర్ సెలవులు తీసుకున్నారని, ఈ క్రమంలో ఆమె స్థానంలో ఏ ఒక్క ఉపాధ్యాయుడిని మండల విద్యాశాఖ అధికారి కేటాయించలేదని, దీంతో విద్యార్థులు పాఠశాలకు వచ్చి పరిసరాలను శు భ్రం చేసుకుని చదువుకుని ఇంటికి వెళ్లిపోతున్నారన్నారు. దీంతో పాఠశాల మూతపడే పరిస్థితి నెలకొందన్నారు. సదరు ఉపాధ్యాయురాలికి సెలవులు మంజూరు చేసిన మండల విద్యాశాఖ అధికారి విషయం తన దృష్టికి రాలేదని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా తమ్ముడపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులకు గాను ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. సదరు ఉపాధ్యాయులు మాలతి, సరితలు సమయపాలన పాటించడం లేదని, ఉపాధ్యాయులిద్దరు రోజుకొకరు చొప్పున ప్రత్యామ్నాయంగా పాఠశాల విధులకు హాజరవుతూ కాలక్షేపం చేస్తున్నా కనీసం విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. దీంతో విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌ను కోల్పోయే ప్రమాదం ఉందని, ఉపాధ్యాయులు తమ వ్యవహార శైలితో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దన్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే



స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల సమస్యను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. తమ్ముడపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిలిపివేసి నెల రోజులు గడుస్తున్నా నేటికీ విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకూబ్‌ఆలీ, వట్టికోటి శేఖర్, వీరమల్ల వెంకట్, మహ్మద్ అబ్దుల్ రజాక్, యంజాల యాదగిరి, అరవింద్, యరగండ్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు మాలతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సుదీర్ఘకాలంగా గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులిద్దరినీ బదిలీ చేసి నూతన ఉపాధ్యాయులను పాఠశాలకు కేటాయించాలని గ్రామ సర్పంచ్ కొట్టం మాధవి రమేష్ యాదవ్ ప్రభుత్వ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామసు_ులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ తెలిపారు.

# నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ప్రవీణ్‌శర్మ

*చండూరు టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గ బ్రాహ్మణ సంఘ సమావేశాన్ని బుధవారం చండూరు పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చండూరు పట్టణానికి చెందిన చెరువెల్లి ప్రవీణ్‌శర్మను ఎన్నుకున్నారు. కోశాధికారిగా కస్తాల గ్రామానికి చెందిన వేమవరపు వెంకటరమణ, గట్టుప్పల్ మండలానికి చెందిన మాడ పాపయ్యశర్మను ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా పెద్ది శ్రీధర్‌శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి తమ వంతు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

# రైతులందరూ ఈ కెవైసి చేయించుకోవాలి

*కనగల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అర్హత ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ఈ కెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి బెజవాడ అమరేందర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 3594 మంది రైతులు ఇంకా ఈ కెవైసి పూర్తి చేసుకోలేదని, వీలైనంత త్వరగా ఆధార్ నెంబర్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయించుకుని ఈ కెవైసి పూర్తి చేసుకోవాలన్నారు. 12వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధి నగదు రైతుల ఖాతాల్లో జమ కావాలంటే తప్పనిసరిగా ఈ కెవైసి చేయించుకోవాలన్నారు. లేని పక్షంలో నగదు జమ కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్వేశిపురం సర్పంచ్ అలుగుబెల్లి పూలమ్మ, ఏఈవో శిరీష, రైతులు పాల్గొన్నారు.

# సీఎం కెసిఆర్‌తోనే అభివృద్ధి

*శాలిగౌరారం, నవంబర్ 30 ప్రభాతవార్త*

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి నాయకులు టిఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఎన్‌జి కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గన్నపురెడ్డి లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు హైద్రాబాద్ ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు టిఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, గుండా శ్రీనివాస్, గంట శంకర్, చెరుకు సుధాకర్, సంకటి అవిలయ్య, ముక్కమల సైదులు, ఉప్పుల నరేష్, నూనెముంతల సత్తయ్య, గంట్ల గోవర్ధన్‌రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు తుల్జాభవాని తీర్ధ ప్రసాదాలను అందజేత

*మర్రిగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్‌ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నట్లు అంతంపేట టిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఐతరాజు హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా తుల్జా భవాని అమ్మవారి తీర్ధప్రసాదాలను బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్, నగేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

*నిడమనూరు, నవంబర్ 30 ప్రభాతవార్త*




జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీల్లో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనునాయక్ తెలిపారు. డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే సుంకోజు అనిత, చెన్నబోయిన సంధ్య, బండారు అభిలాష్‌లను ఆయన ఇతర ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులు జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు.

## సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి

**నడిగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త**

మండలంలోని సిరిపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బుధవారం జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్ధన్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ శేషు, సైదిరెడ్డి, డిఆర్‌పి శ్రీను పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల భోదనను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు పలు సూచనలిచ్చారు. విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలన్నారు. రాయడం, చదవడంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. భోదనా సమయంలో టిఎల్‌ఎంను తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యాభోదన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, సుజాత, ఉపాధ్యాయులు



ఓంకారయ్య, మీరాసాహెబ్, వెంకన్న, జ్యోతి, సిఆర్‌పి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**నడిగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త**

మండలంలోని కరివిరాల గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కుల, మత, వర్గాలకు తావివ్వకుండా సోదరభావంతో జీవించాలన్నారు. సాంఘిక దురాచారాలను రూపుమాపాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను గ్రామాల్లో అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. ఆర్థిక అసమానతలు లేనప్పుడే ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సర్పంచ్



కృష్ణ, ఎంపిటిసి రణబోతు రమాదేవి, ఎంపిడివో యర్రయ్య, ఎస్‌ఐ ఎం. ఏడుకొండలు, ఆర్‌ఐ గోపి, ఎపిఎం రామలక్ష్మి, ఎపీవో నగేష్, రేష్మ, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, పాతకొట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి నామినల్ రోల్స్ పరిశీలన

**నడిగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త**

స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్‌ను పరిశీలించారు. నవంబర్ 24తో వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ముగియడంతో నామినల్ రోల్స్‌ను పరిశీలించారు. మండలంలోని 13 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు నామినల్ రోల్స్‌కు సంబంధించి ప్రతులను వెరిఫై చేయించారు. ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శరత్‌బాబు, బ్రహ్మానందంలు వీటిని ఒక్కొక్కటిగా పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారం సక్రమంగా ఉందా లేదా అనే విషయమై క్షుణ్ణంగా తెలుసుకున్నారు. తప్పులు దొర్లితే సవరించాలని



ఆదేశించారు. డిసెంబర్ 2న డివిజన్ స్థాయిలో నామినల్ రోల్స్ పరిశీలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

**కోదాడ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త**

అర్హులైన పేదలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజినగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 35 వార్డులలో నిజమైన పేద లబ్దిదారులను ఎంపిక చేయాలని అప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పట్టణంలో అసలు నివాస గృహం లేని వారు చాలా మంది ఉన్నారన్నారు. వారిలో కూడా కడు నిరుపేదలు ఉన్నారని, వారిని కూడా ప్రభుత్వ అధికారులు గుర్తించి అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందేలా చూడాలని టిడిపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పిడతల శ్రీనివాసరావు, రేవంత్‌రెడ్డి, షేక్ హబీబ్, సజ్జా రామ్మోహన్‌రావు, జనార్ధన్‌రెడ్డి, టేకుమట్ల దుర్గారావు, షేక్ బాబా షర్ఫుద్దీన్, గంటా ఆదాము, సాగర్, విశ్వనాథం, యల్లయ్య, బాబ్జీ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**నల్లగొండ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త**

ప్రభుత్వ కౌలు రైతులకు రైతుబంధు, రైతుభీమా వర్తింపజేయాలని టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా దుబ్బాక నర్సింహారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయం పండుగలా చేస్తామని చెప్పి ఆచరణలో అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా జరగనన్ని రైతుల ఆత్మహత్యలు తెలంగాణలో జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్ ఒకేసారి రైతులకు రుణమాఫీ చేసి రైతులను ఎన్నో విధాలుగా ఆదుకున్నాడన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రుణమాఫీ లేదని, గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. బ్యాంకులో రైతులకు అప్పులు కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరణి వచ్చిన తరువాత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పోడు భూముల సమస్యలను పరిష్కరించడంతో పాటు అసైన్డ్ భూములలో కబ్జాలో ఉన్న రైతులందరికీ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తండు సైదులుగౌడ్, బొంత వెంకటయ్య, వైస్ ఎంపిపి జిల్లపల్లి పరమేష్, నాయకులు పాశం నరేష్‌రెడ్డి, తుమ్మల లింగస్వామి యాదవ్, అల్లి సుభాష్ యాదవ్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, జాన్‌రెడ్డి, చింతగిరి చైతన్య, చిన్నాల జానయ్య, జహంగీర్, దేవరపల్లి చెల్లారెడ్డి, గౌతమ్, చందు తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో మాజీ ఫ్లోర్ లీడర్ మృతి

**నల్లగొండ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త**



నల్లగొండ మున్సిపల్ కౌన్సిల్‌లో 2000వ సంవత్సరంలో 4వ వార్డు కౌన్సిలర్‌గా, టిడిపి ఫ్లోర్‌లీడర్‌గా పనిచేసిన మారగోని అనంతలక్ష్మి మంగళవారం గుండెపోటుతో మృతి చెందింది. ఆమె ముంబైలో బంధువుల వివాహానికి హాజరు కాగా మంగళవారం గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కాగా ఆమె అంత్యక్రియలు ఈ నెల 2వ తేదీన శాంతినగర్‌లోని స్వగృహంలో నిర్వహిస్తున్నట్లు మృతురాలి భర్త మారగోని యాదయ్య తెలిపారు. ఆమె మృతికి పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా పల్లా దేవేందర్‌రెడ్డి ఎన్నిక

**నల్లగొండ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త**

యాదగిరిగుట్టలో నవంబర్ 27 నుండి 29వ తేదీ వరకు జరిగిన ఎఐటియుసి రాష్ట్ర మూడవ మహాసభలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా పల్లా దేవేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ జిల్లాలో నిత్యం ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఎఐటియుసి అండగా నిలిచి పోరాడుతుందని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు.

## ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించిన విద్యార్థిని

**మునుగోడు, నవంబర్ 30 ప్రభాతవార్త**



మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన నకిరేకంటి పూజిత ఎంబిబిఎస్‌లో ఫ్రీ సీటు సాధించింది. నీట్‌లో ర్యాంకు సాధించిన ఎంబిబిఎస్ ఫ్రీ సీటు దక్కించుకుంది. రెండవ విడత కౌన్సిలింగ్‌లో హైద్రాబాద్ మల్లారెడ్డి మెడికల్ కాలేజిలో సీటు సాధించిన పూజితను అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## మునుగోడు సమీక్షా సమావేశంలో పాల్గొననున్న మంత్రి కెటిఆర్

**మునుగోడు, నవంబర్ 30 ప్రభాతవార్త**

టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు నేడు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి పనులపై పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మంత్రులు జగదీష్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌లతో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 1 గంటల వరకు సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొంటారన్నారు.

## పరిమితికి మించి వాహనాల్లో ఎక్కించరాదు

**మునగాల, నవంబర్ 30 ప్రభాతవార్త**

ఆటోలు, ప్రైవేట్ వాహనాల్లో విద్యార్థులు, ప్రయాణీకులను పరిమితికి మించి ఎక్కించరాదని ఎస్‌ఐ లోకేష్ అన్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఆటోల్లో ఎక్కువగా ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలిగి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అతివేగం, పరిమితికి మించి ఎక్కించి అసౌకర్యంగా డ్రైవర్లు వాహనాలు నడుపుతు ప్రమాదాలకు గురవుతున్నారు. డ్రైవర్లు తమ పక్కన ప్రయాణీకులను ఎక్కిస్తే చర్యలు తప్పవన్నారు. రోడ్డు భద్రతా నియమాల్లో భాగంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని, వాహనాలు నడిపే వారు ఆర్‌సి, లైసెన్స్, ఇన్స్యూరెన్స్ తదితర పత్రాలను కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ముఖ్యంగా వ్యతిరేక దిశలో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో వాహనదారులు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీనికి తోడు వాహనదారులు ఎక్కడపడితే అక్కడ రహదారులపై వాహనాలు నిలపరాదని సూచించారు.

## సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తా: ఎమ్మెల్యే

*నల్లగొండ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త*

ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తానని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముత్యాలమ్మ కాలనీ, అశోక్‌నగర్‌లో స్థానిక పార్టీ నేతల అభ్యర్థన మేరకు ఆయన పర్యటించి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు మంచినీరు, డ్రైనేజి, విద్యుత్, రోడ్ల పరిస్థితిపై సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్‌నగర్, ముత్యాలమ్మ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, రేపటిలోగా అవసరమైన చోట స్తంభాలు పాతి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను, మధ్యమధ్యలో ఉన్న రాతి గుండ్లను తొలగించి మట్టితో లెవల్ చేయాలని,



అండర్ డ్రైనేజి నిర్మాణం చేసిన తరువాతనే సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్ ప్రదీప్‌నాయక్, మారగోని గణేష్, దండెపల్లి సత్తయ్య, కంకణాల వెంకటరెడ్డి, శంకర్, కందాల మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల సాధనకు బలమైన ఉద్యమాలు

*నల్లగొండ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త*

రైతాంగ సమస్యల సాధనకు రానున్న కాలంలో బలమైన ఉద్యమాలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 27న తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ ప్రదర్శన బహిరంగ సభకు ఆశించిన దాని కంటే ఎక్కువ మంది రైతులు హాజరైనట్లు తెలిపారు. 28, 29న జరిగిన ప్రతినిధుల మహాసభలో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న 27 ముఖ్యమైన సమస్యలపై సమగ్రంగా చర్చించి తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, ఏకకాలంలో రైతులకు రుణమాఫీ




చేయాలని, పంటల భీమా, నకిలీ, కల్తీ విత్తనాలు అరికట్టుట, రైతులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందజేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రైతుబంధు, రైతుభీమా వర్తింపజేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13 లక్షల మంది రైతులకు హక్కుదారు పాస్‌పుస్తకాలు అందజేయాలన్నారు. నల్లగొండ జిల్లాలో పండ్ల తోటల రైతులు అధికంగా ఉన్నందున వారు పండించిన పంటకు మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం, కున్‌రెడ్డి నాగిరెడ్డి, కందాల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలో చేరికలు

*నల్లగొండ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త*

కనగల్ మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, పొనుగోడు గ్రామ సర్పంచ్ మెరుగు శివయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ పాలనలో చల్లగా ఉన్నారని, కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధికి సహకరించకపోయినా రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పలువురు స్వచ్ఛందంగా టిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా



ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపిపి కరీంపాషా, మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, పులకరం వెంకన్న, ఖదార్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్‌బాబాను అరెస్టు చేయాలి

*పాలకవీడు, నవంబర్ 30 ప్రభాతవార్త*

యోగా గురువు రాందేవ్‌బాబాను అరెస్టు చేయాలని సిపిఐ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అయినాపురం లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో తెలంగాణ మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న రాందేవ్‌బాబాను రోడ్ల మీద తిరగనివ్వబోమని, యోగాను వ్యాపారం చేస్తూ యోగా ముసుగులో రకరకాల వ్యాపారాలు చేస్తున్నారని, పతంజలిలో తయారయ్యే అనేక వస్తువులు నాసిరకమని ఇటీవల సర్వేలో వెల్లడైందన్నారు. గతంలో కూడా రాందేవ్‌బాబా రాజకీయ వ్యాఖ్యలు చేశాడని, సన్యాసి వేషం వేసుకునే వారు ముక్కు మూసుకుని తపస్సు చేయాలని లేదంటే గుళ్లు, గోపురాల వెంట ప్రదక్షిణలు చేయాలే తప్ప మహిళల పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు. త్వరలో పాలకవీడు మండలంలో ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వబోతుందని, అట్టి హక్కు పత్రాలు మహిళల పేరుతో ఇవ్వాలని మహిళలకు పావలా వడ్డీకి రుణాలు అందించి ఆదుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపంతో అనేక మంది మహిళలు రక్తహీనతతో భాదపడుతున్నారని వారందరికీ ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సమ్మ, జానమ్మ, చిన్న పకీరమ్మ, సైదాభీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానంతో మరొకరికి పునర్జన్మ

*కోదాడ రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

అవయవ దానంతో మరొకరికి బతుకునివ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీనగర్‌కు చెందిన గొర్రె పద్మ తన కుమారుడి అవయవాలను దానం చేసిన సందర్భంగా ప్రభుత్వం చేత అభినందన పత్రాన్ని అభినందనలు పొందిన పద్మను ఎమ్మెల్యే ఈ సందర్భంగా సనా ్మనించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అవయవదానం గొప్పదన్నారు. మనం భౌతికంగా లేకపోయినా మరొకరికి బతుకునిచ్చిన వారమవుతామన్నారు. గొర్రె పద్మను ఆదర్శంగా



తీసుకుని డాక్టర్లు సైతం బతికించలేము అన్న సందర్భంలో అవయవ దానాలు చేసి వారు కూడా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, గంధం పాండు, ఎండి ముస్తఫా, గొర్రె సాయికుమార్, రవికుమార్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నడిగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త*




సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకోవడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలంలోని కరివిరాల గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల పోలీస్ శాఖ, అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యపర్చడం అభినందనీయమన్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపధ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకోవాలన్నారు. అనేక రకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారి పట్ల నిఘా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ఇంచార్జి సర్పంచ్ కృష్ణ, ఎంపిటిసి రమాదేవి, ఎంపిడివో యర్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 3న హుజూర్‌నగర్‌లో వికలాంగుల బస్‌పాస్ మేళా

*కోదాడ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త*

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 3వ తేదీన హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్ నందు కోదాడ ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో వికలాంగుల బస్‌పాస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్‌పాస్ మేళాకు హాజరయ్యే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జీరాక్స్‌లతో పాటు పాస్‌పోర్టు సైజు ఫోటోలను వెంట తీసుకుని రావాలన్నారు. దివ్యాంగులంతా మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉద్యోగ నియామకాలు చేపట్టాలని వినతి పత్రం అందజేత

*నార్కట్‌పల్లి,నవంబర్ 30 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రంలో ఉద్యోగ



నియామకాలను చేపట్టాలని అదే విధంగా నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని కోరుతూ రాష్ట్ర బిజెవైఎం అధ్యక్షులు భాను ప్రసాద్ పిలుపు మేరకు నియోజకవర్గ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు గత 48 నెలల కాలానికి గాను 1,44,768 రూపాయల నిరుద్యోగ భృతిని వెంటనే అందజేయాలని అదే విధంగా అని ్న శాకలలో ఖాళీల నియామకానికి నోటిఫికేషన్లను జారి చేసి జాప్యం చేయకుండా ఖాళీల భర్తీలను చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ మంగ, సర్పంచ్ స్రవంతి వెంకన్న, మండల బిజెపి అధ్యక్షుడు కొరివి శంకర్, అన్ని శాఖల కార్యవర్గ సభ్యులు మరియు నాయకులు మునుకుంట్ల గణేష్, చేపూరి రాజు, వనం శంకర్, ఏర్పుల చిన్న, ఏర్పుల పరమేశ్, కల్లూరి కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

*నార్కట్‌పల్లి,నవంబర్ 30 ప్రభాతవార్త*

మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో సర్వే నెం.434/ఆ భూమికి నీటిని అందించే సాగునీటి కాల్వను దౌర్జన్యంగా ధ్వంసం చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ మాజి ఎంపిటిసి కొమ్ము యాదయ్య బాధిత రైతుతో కలిసి లిఖిత పూర్వకంగా పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పూర్వం నుండి ఉన్న కాల్వను దౌర్జన్యంగా ధ్వంసం చేయడంతో దళిత కుటుంబానికి చెందిన రైతుకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు

**నడిగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త**

పదవ తరగతి వార్షిక పరీక్షలు ఈ ఏడాది మార్చిలో ప్రారంభం కానున్న నేపథ్యంలో సిలబస్ పూర్తికై ఉపాధ్యాయులు దృష్టిసారించారు. ప్రతి ఏడాది డిసెంబర్ రెండవ వారం నాటికి సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేస్తారు. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. కరోనా కారణంగా రెండు విద్యా సంవత్సరాలు ఇంటర్నల్ మార్కుల ఆధారంగా విద్యార్థులను ఉత్తీర్ణులుగా ప్రభుత్వం ప్రకటించింది. 2020-21 విద్యా సంవత్సరంలో మే మాసంలో వార్షిక పరీక్షలు నిర్వహించింది. కరోనా కారణంగా 70 శాతం సిలబస్ మాత్రమే వార్షిక పరీక్షల్లో ఇచ్చిన సంగతి తెలిసిందే. వివిధ సబ్జెక్టులకు సంబంధించి కొన్ని చాప్టర్లను తొలగించి ప్రశ్నాపత్రాలను తయారు చేశారు. 11 పేపర్లను ఆరు పేపర్లకు కుదించి పరీక్షలను నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం మాత్రం నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నందున సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులు ముమ్మరంగా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం 100 శాతం సిలబస్‌ను సబ్జెక్టుల వారీగా పూర్తి చేయాల్సి ఉంది. ఆరు పేపర్లు మాత్రమే నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేసేందుకు కుస్తీ పడుతున్నారు. విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా తరగతులకు హాజరై విద్యనభ్యసిస్తే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకునే అవకాశం ఉంటుంది. 100 శాతం సిలబస్ పరీక్షల్లో కవరయ్యేలా ప్రశ్నాపత్రాలు రూపొందించనున్నందున సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి రివిజన్ చేస్తేనే విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులు సిలబస్ పూర్తికై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల మొదటి వారంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిం చేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పాఠశాల ప్రారంభ సమయానికి ముందు ఒక గంటసేపు, పాఠశాల సమయం ముగిసిన అనంతరం మరో గంటసేపు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. ఈ మేరకు షెడ్యూలును రూపొందించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రోజుకొక సబ్జెక్టు చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహించి చదివించడంతో పాటు సిలబస్‌ను రివిజన్ చేసి టెస్టులను నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసేందుకు తరగతులు నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్‌లోనే ప్రత్యేక తరగతుల నిర్వహణ ప్రారంభిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులు వివిధ రకాల చర్యలను నూతన విధానాలను అవలంభిస్తున్నారు. విద్యార్థులు చదవడం, రాయడంలో నైపుణ్యాలను మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

**నార్కట్‌పల్లి,నవంబర్ 30 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 8 ఏండ్లుగా రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేయడం జరిగుతున్నదని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య,జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి మండలంలోని చిప్పలపల్లి , తిరుమలగిరి గ్రామాలలో పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.వారికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు.గ్రామంలో 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న ఘనత టీఆర్ఎస్‌దేనని, ముఖ్యమంత్రి నాయకత్వంలో గ్రామాలు పట్టణాల రూపురేఖలే మారిపోయాయని, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు,వైకుంఠధామాలు,డంపింగ్ యార్డులు, రైతు వేదికలను నిర్మించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.భవిష్యత్‌లో నీటి ఎద్దడి ఏర్పడకుండా భూగర్భ జలాలు పెరిగేందుకు చర్యలు చేపడుతున్నామని, ,చెరువులన్నీ జలకళను సంతరించుకుటుంన్నాయని, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామానికి మంచినీటి సరఫరా అందుతుందన్నారు.ప్రతి



గ్రామానికి కూడా అన్ని మౌళిక సదుపాయాలు ఉండేలా పక్కా రోడ్డు, వైద్య సదుపాయాలు, రైతులకు అండగా రైతు బంధు, రైతు భీమా పథకాలకు రూపకల్పనకు శ్రీకారం చుట్టారని అన్నారు.అన్ని వర్గాల వారికి ఆసరాగా పింఛన్లు, ఆడపిల్లలకు కానుకగా కళ్యాణ లక్ష్మీ పథకాలను అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసిలు , సర్పంచ్‌లు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తఉల, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌లను పరామర్శించిన జానారెడ్డి

**తిరుమలగిరి సాగర్, నవంబరు 30, ప్రభాతవార్త:**

మండలంలోని చింతలపాలెం గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ యల్లమల్ల చినరామయ్య, యల్లమల్ల కాశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు సింగం కాశి రాములు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ వీరు ఇటీవ లకాలంలఅనారోగ్యంతో బాధపడుతున్నారనే విషయంం తెలుసుకొని పరామర్శించిన తెలిపారు. అయన వెంట మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రమావత్ శంకర్‌గయక్, యువజ కాంగ్రెస్ ఇయోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, భిక్షమయ్య,



నాగేందర్‌నాయక్, లచ్చయ్య, శౌరీనాయక్, సైదారావు, బిచ్యాలు, మోహన్‌నాయక్, సాంబయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ధర్నా

**నకిరేకల్ , నవంబర్ 30, ప్రభాతవార్త**

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ దైద స్వప్న ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో డిపిసిసి పిలుపు మేరకు భూ సమస్యలపై , ధరణి పోర్టల్ రద్దు , లక్ష రూపాయల రుణమాఫీ , రైతు సమస్యలపై పార్లమెంటు సబ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించామన్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ధర్నాలో చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహా , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు



కొండ శంకర్ గౌడ్, మాజీ యంపిపిరెడ్డిపల్లి సాగర్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాద లింస్వామి, శ్రీనివాస్ రెడ్డి, జంపాల వెంకన్న , మాజీ ఎంపీటీసీ వెంకట్నర్సు , కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేష్ , బొబ్బలి రామిరెడ్డి , బీసీ సెల్ అధ్యక్షుడు బర్ల స్వామి , మోతే మహేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు యం.డి యూసుఫ్ , భరత్ , క్రాంతి , మధు పాల్గొన్నారు.

# బస్‌డిపోను కాపాడుకుంటాం

**నార్కట్‌పల్లి,నవంబర్ 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే మొదటి బస్‌డిపోగా నిలిచి అనేక సంవత్సరాలనుండి మండల ప్రజలకు ప్రధాన జీవనోపాధిగా ఉన్న నార్కట్‌పల్లి బస్‌డిపోను అన్యాయంగా మేసివేయడం తగదని తమ తాతలనాటి నుండి బస్‌డిపో అభివృద్ధి చెందుతుందని ఎదురు చూడమే తప్ప ఎటువంటి అభివృద్ధి కనిపించకపోగా కొత్తగా బస్‌డిపోనే ఎత్తి వేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదని నార్కట్‌పల్లి మండల మాజి జడ్‌పిటిసి ,బిసి సంఘం రాష్ట్ర నాయకులు దూదిమెట్ల సత్తయ్య అన్నారు.బుధవారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ బస్‌డిపో ఆవరణలో వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేసి మరింతగా అభివృద్ధి పరిచి పట్టణ ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతుందని కలలు కన్నామని, కానీ ఎటువంటి అభివృద్ధి చోటు చేసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తమ మండలానికే గుర్తింపుగా నిలిచిన బస్‌డిపోను కాపాడుకునేందుకు కలిసికట్టుగా పోరాటాలైనా చేస్తామని ఆయన అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి డిపోను సందర్శించడానికి వచ్చిన ఆర్‌టిసి అధికారులకు తమ విజ్ఞప్తిని తెలియజేశామని, డిపోను తరలించడానికి ప్రయత్నించవద్దని కోరినట్లు తెలిపారు.

# బస్టాండ్ అభివృద్ధికి రూపకల్పన చేయాలి

**నార్కట్‌పల్లి,నవంబర్ 30 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి బస్‌డిపో ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో దుకాన సముదాయాలను ఏర్పాటు చేసేలా రూపకల్పన చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆర్‌టిసి అధికారులకు సూచించారు.బుధవారం నార్కట్‌పల్లి బస్ డిపోను ఆయన హైద్రాబాద్ జోన్ ఆర్‌టిసి ఈడి పురుషోత్తం మరియు ఆర్‌టిసి అధికారులతో కలిసి సందర్శిం చారు.బస్‌స్టాండ్ అభివృద్ధికి ఇప్పటికే పలుమార్లు ఆర్‌టిసి చైర్మన్ ఎండిలతో మాట్లాడడం జరిగిందని, పట్టణ ప్రజల సహకారంతో పూర్తి స్థాయి అభివృద్ధి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో ఆర్‌టిసి అధికారులు, మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నార్కట్‌పల్లి,నవంబర్ 30 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండలంలోని తొండ్లవాయి గ్రాయానికి చెందిన పల్లె లింగయ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.యలడవెల్లి గ్రామానికి చెందిన సామ సత్తి రెడ్డి కోడలు లావణ్య కూడా ఇటీవలి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.వారి వెంట ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ నియోజకవర్గ పెరిక సంఘం అధ్యక్షుడిగా అంకతి సత్యం

**నిడమనూరు, నవంబర్ 30 ప్రభాతవార్త**



నాగార్జునసాగర్ నియోజకవర్గ పెరిక సంఘం అధ్యక్షుడిగా మండలంలోని పార్వతిపురం గ్రామానికి చెందిన అంకతి సత్యం ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతున్నారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు సంఘ నాయకులు, పలు పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ బలోపేతాని శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

# మురికి కూపంతో దుర్గంధం వెదజల్లుతున్న మాల్ బస్టాండ్

## అభివృద్ధికి ఆమడ దూరం
## పట్టించుకోని ఆర్‌టిసి అధికారులు

*చింతపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త*

గత 30 సంవత్సరాల క్రితం చింతపల్లి మండల పరిధిలోని హైద్రాబాద్ - నాగార్జునసాగర్ రహదారి వెంటమాల్ విటి నగర్ గొడకొండ్ల సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్‌టిసి మాల్ బస్టాండ్ నాటి నుండి నేటి వరకు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండటం గమనార్హం. పాలకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా ప్రయాణీకుల కోసం ఏర్పాటు చేసిన నిత్యం రద్దీగా ఉండే మాల్ బస్టాండ్ మాత్రం అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరం. ఈ ప్రాంతంమూడు జిల్లాల కూడలి నాంపల్లి, మర్రిగూడ, చండూర్, నల్లగొండ ప్రాంతాలకు నుండి వచ్చి వెళ్ల బస్సులు, అదే విధంగా 60 నుండి 70 బస్సులు, హైద్రాబాద్, దేవరకొండ డిపోల నుండి సమారు 100 బస్సులు ప్రయాణీ కులతో రద్దీగా వెళుతుంటాయి. అదేవిధంగా హైద్రాబాద్ నుండి విజయవాడ, ఒంగోలు, మాచర్ల, గుంటూరు తదితర ప్రాంతాలకు ఈ హైవేపై నుండి ఆంధ్రకు బస్సులు సైతం వెళుతుంటాయి. దీంతో గొడకొండ్ల, మాల్ విటిన గర్‌లో ఏర్పాటు చేసిన బస్టాండ్ ప్రతినిత్యం ప్రయాణీకులతో నిండికొని ఉంటుంది. అదేవిధంగా మహబూబ్‌నగర్, మాడ్గుల, ఆమనగల్, కల్వకుర్తి ప్రాంతాల నుండి కూడా బస్సులు ఈ బస్టాండ్‌కు వచ్చి వెళుతుంటాయి. గొడకొం డ్ల గ్రామం ప్రతినిత్యం దిన దినాభివృద్ధి చెందుతూ సుమారు 4వేల పై చిలుకు జనాభాతో ఈ ప్రాంతం ఎపుడు రద్దీగా ఉంటుంది. చింతపల్లి మండలకేంద్రానికి, రంగారెడ్డి జిల్లా బోర్డర్‌లో ఈ బస్టాండ్ నెలకొని ఉండటంతో ఇ బ్రహీంపట్నం డిపోకు చెందిన బసు ్సలు అరగంటకు ఒకసారి వచ్చి వెళుతుంటాయి. ఇంత రద్దీగా ఆర్టీసి బస్సులు వచ్చి వెళుతున్నప ్పటికీ ఆర్‌టిసి అధికారులు ఈ మాల్ బస్టాండ్‌పై దృష్టి మళ్లించకపోవడంతో అభివృద్ధికి నోచుకోక లేదని, ప్రయాణీకులు బస్టాండ్ ఆవరణలో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనవలసి దుస్థి నెలకొం ది. బస్టాండ్ వెనుక భాగాన మురికి కూపంతో గ్రామం నుండి వచ్చే డ్రైనేజీలలో మురికి నీరు బస్టాండ్ సమీపంలో నే నిలిచి ఉండటంతో దుర్గంధం వెదజల్లుతుంది. దీనికి తోడు బస్టాండ్‌కు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో





పందులు స్వైర విహారం చేస్తూ ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తునా ్నయి. అదేవిధంగా ప్రయాణీకులు తా ము తెచ్చుకున్న వాహనాలను ఎక్కడి పడితే అక్కడ పెట్టడంతోపాటు ఆటోలు, కార్లు,జీపులు, ప్రైవేట్ వాహనాలు బస్టాండ్‌లోని చెట్ల కింద పెట్టడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళ ప్రయాణీకులకు మూత్రశాలలు సరిగా లేకపోవడంతో ఆడవారు, మగవారు సైతం మల విసర్జనకు వెళ్లాలంటే దారుణమైన పరిస్థి తి. అదేవిధంగా ప్రయాణీకులకు దాహం వేసినట్లయితే మంచినీరు కోసం రోడ్డు అవతలికి వెళ్లి తాగు నీటిని తెచ్చు కోవలసిన పరిస్థితి ఎదురవుతుంది. దీనికి తోడు రాత్రి సమయంలో బస్టాండ్ ఆవరణలో విద్యుత్ లైట్లు లేక ప్రయాణీకులకు నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు ఎదురో ్కంటున్నారు. ఇటీవల కంట్రోలర్ ఉండి బస్టాండ్‌లో బస్‌లను ఆదుపు చేయడంతో పాటు ప్రయాణీకులకు వివరాలు, సూచనలు అందించేవారు. కంట్రోలర్ సమయానికి రాకపోవడంతో ఏ బస్సు ఎటు పోతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంటుంది. ప్రతినిత్యం వివిధ ప్రాంతాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థులు బస్ టాప్‌పై ఎక్కి కళాశాలకు రావలసిన పరిస్థితి నెలకొంది. అదేవిధంగా బస్టాండ్ ముందు రహదారిపై ప్రైవేట్ వాహనాలు ఆపి ప్రయాణీకులను ఎక్కించుకోవడంతో ప్రమాదాలు చోటు చేసుకోవడ ంతో పాటు ఆర్టీసి ఆదాయానికి గండి కొడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయమై ప్రయాణీ కులు పలుమార్లు సంబంధిత జిల్లా అధికారులకు, దేవరకొండ, ఇబ్రహీంపట ్నం డిపో మేనేజర్‌కు, ఆర్టీసి అధికారులకు విన్నవించినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారు తప ్ప సమస్య పరిష్కరించడం లేదని వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు, గొడకొండ్ల వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా చొరవ తీసుకొని బస్టాండ్‌లో ప్రయాణీకులకు సరైన సదుపాయాలను కల్పించి తోడ్పాటును అందించాలని అర్టీసి అధికారులను కోరుతున్నారు.

# కంప్యూటర్లు అలంకారప్రాయం

## సాంకేతిక విద్యకు విద్యార్థులు దూరం

*చిట్యాల రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఉన్నత పాఠశాలల్లో లక్షలాది రూపాయలతో ప్రభుత్వం కంప్యూటర్లను ఏర్పాటు చేసినా అవి వినియోగంలోకి రావడం లేదు. భోదించే వారు లేక మూలనపడ్డాయి. దీంతో విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమవుతున్నారు. ఒకో ్క పాఠశాలకు 10 నుండి 15 అందజేత...సుమారు దశాబ్ద కాలం క్రితం ఒకో ్క ఉన్నత పాఠశాలలో 10 నుండి 15 వరకు కంప్యూటర్లను అందించారు. తాత్కాలిక ప్రాతిపదికన భోదకులను నియ మించారు. సుమారు ఆరేళ్ల తరువాత ప్రభుత్వం వీరిని తొల గించింది. మండలంలోని పాం శాలల్లో ఒకటి, రెండు మినహా ఎక్కడా కూడా కంప్యూటర్లు పనిచేయడం లేదు. ప్రత్యేక గదుల్లో భద్రపరిచినా అవి దుమ్ము పట్టిపోతున్నాయి. మరమ్మత్తులు చేసేది ప్రైవేట్ సంస్థ ఏజెన్సీ కావడంతో నిర్వహణ కూడా చూసుకోవడం లేదు. వాటికి అ మర్చిన కేబుళ్లను ఎలుకలు కొరుకుతున్నాయి. మండలంలో 24 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 11 ఉన్నత పాఠశాలలకు గానూ 3416 మంది విద్యార్థులు వివిధ తరగతులలో విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరంతా సాంకేతిక విద్యలో రాణించాల్సి ఉంది.పాఠశాలల వారీగా



**కంప్యూటర్లు...** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్రాంపల్లిలో 10, వెలిమినేడులో 15, పెద్దకాపర్తిలో 11, చిట్యాలలో 11, నేరడలో 11, వట్టిమర్తిలో 10, ఉరుమడ్లలో 11, ప్రాథమికోన్నత పాఠశాల పిట్టంపల్లిలో 5, తాళ్లవెల్లంలలో 5 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లోని కంప్యూటర్లు ఉన్నా అవి తుప్పు పట్టే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఇవి అన్ని పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్నాయి. కంప్యూటర్ నేర్చుకోవాలని ఉంది: బండ శ్రీలక్ష్మి, పదవ తరగతి, గుండ్రాంపల్లి(సిటిఎల్ 04) కంప్యూటర్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నా దూరం అవుతున్నాం. గతంలో మా పాఠశాలలో భోదనకులు రెండేళ్ల పనిచేశారు. ప్రస్తుతం భోదకులు లేకపోవడంతో కొన్ని కంప్యూటర్లు మూలనపడ్డాయి. పాఠశాలల వారీగా వివరాల నమోదు: కూకుట్ల నర్సింహ, మండల విద్యాధికారి, చిట్యాల కంప్యూటర్ల నిరుపయోగంపై ఉన్నతాధికారులు పాఠశాలల వారీగా వివరాలు అడిగారు. వివరాలను నమోదు చేశాం. బాగు చేయించే విధంగా దృష్టిసారిస్తున్నాం. గతంలో నిర్వహణ బాధ్యత ప్రైవేట్ వారికి అప్పగించడంతో సమాచారం ఇచ్చినా సకాలంలో వారు స్పందింలేదు. భోదకుల నియామకం విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రికి వినతి



*చిట్యాల రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్యాహ్న భోజన పథకంలో భాగంగా సరఫరా జరిగే బియ ్యం పురుగులు పట్టి ఉంటున్నాయని, వాటిని తినే విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, నాణ్యమైన బియ్యాన్ని అందించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆ గ్రామ ఉపసర్పంచ్ ఆవుల రమేష్ వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని, మరో నాలుగు నెలల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించి సమస్యను పరిష్కరించాలని కోరారు. బియ్యంలో పురుగులు రావడం, నాణ్యత లేకపోవడంతో వంట చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు కృషి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# దళిత బంధుతో దళితుల జీవితాల్లో నూతన వెలుగులు

*కోదాడ రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

గత ప్రభుత్వాల హయాంలో అణచివేయబడిన దళితుల జీవితాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని గుడిబండ గ్రామానికి చెందిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా 100 కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున రూ. 10 కోట్ల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశామని, అదే విధంగా బుధవారం మంజూరైన గేదెల పంపిణీ, ప్రభుత్వ నిధులతో నిర్మించిన షెడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఏమైతే కోరుకున్నారో అవన్నీ ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారం చేస్తున్నారన్నారు. నేడు దళిత బంధు పథకంతో దళితులు అర్థికాభివృద్ధి సాధించి తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. టిఆర్‌ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో తెలంగాణ దళిత బంధు పథకం అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, దళిత బంధు పథకంలో దళితులను ఎంపిక చేసి ఒక్కో లబ్దిదారుడి బ్యాంకు ఖాతాల్లో మధ్యవర్తులు, ఇతర ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా నేరుగా రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని నేరుగా జమ చేస్తున్నామన్నారు. గ్రామంలోని ప్రజలందరూ డిజె చప్పుళ్ళ, భాజాభజంత్రీలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శిరీష, వైస్ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయశ్రీ, సర్పంచ్ అలివేలు మంగమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్, నాయకులు బుడిగం నరేష్, సలీం, భిక్షం, శేషు, మాజీ సర్పంచ్ శ్రీను, గీత, రవికుమార్, గోపి, లబ్దిదారులు, నాయకులు పాల్గొన్నారు.

